- aruhi group
www.mahaaprabha.com

నమస్తే మహాప్రభ

ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ

తెలుగు దినపత్రిక

శనివారం
26-09-2026

సంపుటి : 01 సంచిక : 185 పేజీలు : 08 వెల : ₹5/-

తెలంగాణ , ఆంధ్రప్రదేశ్.

Published From RANGAREDDY TELANGANA.RNI NO : TGTEL/26/A0738 VOLUME 01 ISSUE185 NAMASTEY MAHAAPRABHA



Mr. NAKKA RAJU
Chairman of Mahaaprabha

గంగమ్మ ఒడికి ఖైరతాబాద్ గణనాథుడు

69 అడుగుల పంచముఖ సంకటహర మహాగణపతి నిమజ్జనం ప్రశాంతంగా పూర్తి..

- ఉదయం 9.30 గంటలకు ఖైరతాబాద్‌లో ప్రారంభమైన శోభాయాత్ర
- సెన్సేషన్ థియేటర్, రాజ్‌దూత్ చౌరస్తా మీదుగా కొనసాగిన ఊరేగింపు
- తెలంగాణ తల్లి చౌరస్తా, ఎన్టీఆర్ మార్గ్ మీదుగా హుస్సేన్‌సాగర్‌కు చేరిక
- 69 అడుగుల ఎత్తుతో కొలువుదీరిన పంచముఖ సంకటహర మహాగణపతి
- మధ్యాహ్నం 2.30 గంటలకు భారీ క్రేన్లతో నిమజ్జనం
- ఎన్టీఆర్ మార్గ్ వైపు క్రేన్ నంబర్ 4 వద్ద పూర్తయిన నిమజ్జనం
- చివరి దర్శనం కోసం రాష్ట్రాల నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తులు
- భారీ బందోబస్తు, ట్రాఫిక్ మళ్లింపులతో ప్రశాంతంగా ముగిసిన వేడుకలు

భాగ్యనగరం గణనాథుల నిమజ్జనాలతో భక్తి సంద్రంగా మారింది. జయజయధ్వానాలతో నగరం మార్మోగగా.. ఖైరతాబాద్ బడా గణేశుడి నిమజ్జనం వైభవంగా, ప్రశాంతంగా ముగిసింది. 69 అడుగుల 'పంచముఖ సంకటహర మహాగణపతి'కి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శోభాయాత్రగా హుస్సేన్‌సాగర్‌కు తరలించారు. మధ్యాహ్నం 2.30 గంటలకు ఎన్టీఆర్ మార్గ్ వైపు క్రేన్ నంబర్ 4 వద్ద భారీ క్రేన్ల సాయంతో నిమజ్జనం పూర్తి చేశారు. ఈ వేడుకను తిలకించేందుకు లక్షలాది మంది భక్తులు తరలిరాగా.. పోలీసులు భారీ బందోబస్తు, ట్రాఫిక్ మళ్లింపులతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు.





హైదరాబాద్ సెప్టెంబర్ 25. (మహాప్రభ)
భాగ్యనగరం ఆధ్యాత్మిక సంద్రమైంది.. భక్తి పారవశ్యం వెల్లివిరిసింది. శుక్రవారం ఎటు చూసినా గణనాథుల కోలాహలం.. జయజయ ధ్వానాలతో నగరం పులకించిపోయింది. ఖైరతాబాద్ బడా గణేశుడి విమహానిమజ్జన వేడుకలు అత్యంత వైభవంగా, ప్రశాంతంగా ముగిశాయి. ఈ ఏడాది 69 అడుగుల భారీ ఎత్తుతో కొలువుదీరిన 'పంచముఖ సంకటహర మహాగణపతి' హుస్సేన్‌సాగర్ గంగమ్మ ఒడికి చేరారు. భక్తుల జయజయధ్వానా మధ్య హుస్సేన్‌సాగర్‌లో
-మిగతా 3 లో



ఇరాన్‌పై సైనిక చర్య సరైందే..!

- ఇరాన్‌లో మార్పు తప్పదు..
- అక్కడ చివరకు ప్రజలదే పైచేయి అవుతుంది
- దాడులను సమర్థించుకున్న ఇజ్రాయెల్ ప్రధాని
- అంతర్జాతీయ విమర్శలపై తన వైఖరికి సమర్థన
- నెతన్యాహు ప్రసంగిస్తుండగా పలు దేశాల ప్రతినిధులు వాకౌట్
- ముప్పుని యూదు వ్యతిరేకి అంటూ విమర్శలు



పార్టీలు మారిన 111 ఎంపీలు, ఎమ్మెల్యేలు

- 2022--26 మధ్య ఎంపీలు, ఎమ్మెల్యేల పార్టీ మార్పులపై ఏడీఆర్ నివేదిక
- 26 మంది లోక్‌సభ సభ్యులు పార్టీ మార్పు
- 7 మంది రాజ్యసభ సభ్యుల ఫిరాయింపు
- 78 మంది ఎమ్మెల్యేలు పార్టీలు మారినట్లు వెల్లడి
- నాగాలాండ్‌లో అత్యధికంగా 32 కేసులు
- పశ్చిమ బెంగాల్‌లోనూ భారీగా ఫిరాయింపులు
- 81 మందిని చేర్చుకున్న ఎన్‌పీఎఫ్, బీజేపీ, ఎన్‌సీపీఐ
- తెలంగాణలో 9 మంది ఎమ్మెల్యేల పార్టీ మార్పు
- గోవాలో 8 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీజేపీలో చేరిక

03

మోడీ, షాలను 'దేశద్రోహులు' అంటారా?

- రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆగ్రహం..
- క్షమాపణ చెప్పాలని బీజేపీ డిమాండ్
- ప్రధాని, హోంమంత్రి పదవుల గౌరవాన్ని కాపాడాలని సూచన
- రాహుల్ వ్యాఖ్యలు ప్రజాస్వామ్య రాజకీయాలకు అనుచితమని బీజేపీ నేతల విమర్శ
- వ్యక్తిగత విమర్శలతో రాజకీయ చర్చ స్థాయి దిగజారుతోందన్న కిషన్‌రెడ్డి
- కాంగ్రెస్ వరుస పరాజయాల నేపథ్యంలో అసహనంతో వ్యాఖ్యలు చేస్తున్నారని కిషన్‌రెడ్డి ఆరోపణ
- రాహుల్ వ్యాఖ్యలపై ఢిల్లీలో బీజేపీ నిరసన, యువమోర్చా ప్రతినిధి పోలీసులకు ఫిర్యాదు



హైదరాబాద్ సెప్టెంబర్ 25. (మహాప్రభ)
ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాలను ఉద్దేశించి లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన 'దేశద్రోహి' వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర చర్చకు దారితీశాయి. ఈ వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి, తెలంగాణకు చెందిన బీజేపీ నేత జి. కిషన్ రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ప్రజల ఓట్లతో అధికారంలోకి వచ్చిన ప్రధానమంత్రి, హోంశాఖమంత్రిని ఉద్దేశించి ఇలాంటి పదజాలాన్ని
-మిగతా 3 లో

మూడేండ్ల బాలికకు 60 ఏండ్ల వృద్ధుడితో పెండ్లి!

పాకిస్థాన్‌లో కలకలం..
రూ.25 లక్షల కోసం బాలిక తండ్రి వివాహం కుదిర్చినట్లు ఆరోపణలు





బురద రాజకీయాలు మానండి.. సాగుకు నీళ్లివ్వండి

- గోదావరి వరద జలాలను ఎత్తిపోసి జలాశయాలు నింపాలని మంత్రి ఉత్తమ్‌కు హరీశ్‌రావు బహిరంగ లేఖ
- 24 గంటలు మోటార్లు నడిపి రిజర్వాయర్లు నింపాలని డిమాండ్
- ఎల్లంపల్లి వద్ద భారీగా గోదావరి వరద ప్రవాహం
- అన్నపూర్ణ, రంగనాయక సాగర్ డెడ్ స్టోరేజీలో ఉన్నాయన్న హరీశ్
- మల్లన్న సాగర్‌లో 50 టీఎంసీలకు 13 టీఎంసీలే నీరు
- కొండపోచమ్మ సాగర్‌లో 15 టీఎంసీలకు 6 టీఎంసీల నిల్వ
- నీళ్లు లేక రంగనాయక సాగర్ పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ మూతపడిందని వెల్లడి
- జలాశయాలు నింపితే 5 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని సూచన
- బురద రాజకీయాలు పక్కనపెట్టి గోదావరి జలాలను సద్వినియోగం చేసుకోవాలని హరీశ్ డిమాండ్

హైదరాబాద్, సెప్టెంబర్ 25. (మహాప్రభ)
ప్రస్తుతం గోదావరి నదిలో ఎల్లంపల్లి వద్ద వరద ప్రవాహం భారీగా ఉన్నందున మోటార్లు నడిపి రిజర్వాయర్లను నింపాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి బీఆర్ఎస్ఎల్పీ ఉప నేత హరీశ్‌రావు సూచించారు. బురద రాజకీయాలు పక్కకు పెట్టి వరదలను ఉడిసి పట్టి జలాశయాలు నింపాలని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి రాసిన లేఖలో ఆయన పేర్కొన్నారు. నీళ్లు లేక ఫ్యాక్టరీలు మూతపడుతున్నా కాంగ్రెస్ పాలనలో కనీస కదలిక లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎల్ నినో బూచిని చూపి కాంగ్రెస్ ప్రభుత్వం తప్పించుకోవాలని ప్రయత్నిస్తే వదిలి
-మిగతా 3 లో

రేవంత్‌రెడ్డికి ప్రతిష్ఠాత్మక అవార్డు

కేరళలో 'ఆర్యాదాన్ ముహమ్మద్-2026 బెస్ట్ పబ్లిక్ సర్వెంట్ అవార్డు' స్వీకరించిన తెలంగాణ సీఎం

- నిలంబూర్‌లో రేవంత్‌రెడ్డికి అవార్డు ప్రదానం చేసిన కే.సీ. వేణుగోపాల్
- ఆర్యాదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పురస్కారం
- రూ.లక్ష నగదు, ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందజేత
- రైతులు, వెనుకబడిన వర్గాల సంక్షేమ కార్యక్రమాలకు గుర్తింపు
- దూరదృష్టితో కూడిన నాయకత్వాన్ని గుర్తించి ఎంపిక చేశామన్న ఫౌండేషన్
- కేరళ వెలుపల నుంచి ఈ అవార్డుకు ఎంపికైన తొలి వ్యక్తినని రేవంత్ వెల్లడి
- స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, రాజ్యాంగ పరిరక్షణపై రేవంత్ వ్యాఖ్యలు
- కేరళ నుంచి మొదలైన కాంగ్రెస్ గాలి దేశవ్యాప్తంగా విస్తరించాలన్న సీఎం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి సెప్టెంబర్ 25. (మహాప్రభ)
తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డికి కేరళలో ప్రతిష్ఠాత్మక 'ఆర్యాదాన్ ముహమ్మద్-2026 బెస్ట్ పబ్లిక్ సర్వెంట్ అవార్డు' లభించింది. కేరళలోని నిలంబూర్ లో శుక్రవారం జరిగిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో ఆ పురస్కారాన్ని రేవంత్ స్వీకరించారు. కాంగ్రెస్ అగ్రనేత, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కే.సీ. వేణుగోపాల్... సీఎం రేవంత్‌రెడ్డికి అవార్డును ప్రదానం చేశారు. కేరళ దిగ్గజ కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి దివంగత ఆర్యాదాన్ ముహమ్మద్ స్మారకార్థం ఆర్యాదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ ఈ పురస్కారాన్ని ఏర్పాటు చేసింది. ఈ అవార్డు కింద రూ.లక్ష నగదు, ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందజేశారు. రైతులు, వెనుకబడిన వర్గాలు, ఇతర సామాజిక వర్గాలు,
-మిగతా 3 లో



బ్రహ్మోస్‌తో పాక్‌కు నిద్రలేదు

- యూపీ ట్రేడ్‌షోలో అమిత్ షా కీలక వ్యాఖ్యలు
- బ్రహ్మోస్ క్షిపణులతో నిద్రపోతున్న పాక్‌కు కునుకులేదన్న షా
- ఏకే-203 రైఫిళ్లతో నక్సలైట్లు, ఉగ్రవాదులకు ముప్పు
- స్వావలంబన దిశగా భారత రక్షణ రంగం
- ఆధునిక ఆయుధాల తయారీలో భారత్ వేగంగా ముందడుగు
- రక్షణ పరికరాల కోసం ఇతర దేశాలపై ఆధారపడిన గతం
- ఇప్పుడు ఆయుధాలను తయారు చేసి ఎగుమతి చేసే స్థాయికి భారత్
- యూపీ డిఫెన్స్ కారిడార్‌లో పెట్టుబడుల వెల్లువ
- ఝాన్సీ, చిత్రకూట్, లక్నో, ఆగ్రా, అలీగఢ్, కాన్పూర్‌లో నోడ్లు
- గ్రేటర్ నోయిడాలో యూపీ ఇంటర్నేషనల్ ట్రేడ్‌షో ప్రారంభం
- పెరుగుతున్న రక్షణ సామర్థ్యంతో దేశ భద్రతకు మరింత బలం



'ఓటు బ్యాంక్ రాజకీయాలొద్దు'

- సామాజిక సంస్కరణలపై దృష్టి పెట్టండి
- బీజేపీ కార్యకర్తలకు ప్రధాని మోడీ పిలుపు
- 12 ఏళ్లలో దేశంలోని నగరాలు, గ్రామాల మధ్య అంతరం గణనీయంగా తగ్గిందన్న ప్రధాని
- గ్రామాల్లో మౌలిక సదుపాయాలు ఎంతో మెరుగుపడ్డాయని వెల్లడి

న్యూఢిల్లీ సెప్టెంబర్ 25. (మహాప్రభ)
ఓటు బ్యాంకు రాజకీయాలకు బదులుగా సామాజిక సంస్కరణలు, సానుకూల మార్పులపై దృష్టి సారించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బీజేపీ కార్యకర్తలకు శుక్రవారం పిలుపునిచ్చారు. వారణాసి నుంచి వాద్‌నగర్ వరకు సాగుతున్న సేవా యాత్ర (మోటార్ సైకిల్ ర్యాలీ)లో పాల్గొంటున్నవారితో వర్చువల్‌గా మాట్లాడారు. గత 12 ఏళ్లలో దేశంలోని నగరాలు, గ్రామాల మధ్య అంతరం గణనీయంగా తగ్గిందని, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు ఎంతో మెరుగుపడ్డాయని మోడీ పేర్కొన్నారు. దేశంలో మహిళల్లో స్వయం సమృద్ధి కూడా పెరిగిందని
-మిగతా 3 లో

మహారాష్ట్రలో 19 ఏళ్ల యువతిపై గ్యాంగ్‌రేప్..

--ఆటో డ్రైవర్లు సహా ఐదుగురు అరెస్ట్



న్యూఢిల్లీ సెప్టెంబర్ 25.(మహాప్రభ)

మహారాష్ట్రలో దారుణం జరిగింది. 19 ఏళ్ల యువతిపై కొందరు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ ఘటన సెప్టెంబర్ 24, వేకువ ఝామున, మహారాష్ట్ర, వార్ధా రైల్వే స్టేషన్ పరిధిలో జరిగింది. ఈ ఘటనపై బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పోలీసులు ఐదుగురిని అరెస్టు చేశారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు వెల్లడించిన వివరాలివి. మహారాష్ట్రకు చెందిన ఒక 19 ఏళ్ల యువతి తన చంద్రాపూర్‌లో ఉన్న తన బంధువుల్ని కలిసి, సేవాగ్రామ్ వెళ్లింది.అక్కడ్నుంచి బుధవారం అర్ధరాత్రి వార్ధా రైల్వే స్టేషన్ చేరుకుంది. రైల్వేస్టేషన్‌లో ఒంటరిగా ఉన్న యువతిని బస్సు డిపోకు తీసుకెళ్తానని నమ్మించి ఒక ఆటో డ్రైవర్ తన ఆటోలో ఎక్కించుకుని వెళ్లాడు. అయితే, బస్ డిపోకు తీసుకెళ్లకుండా నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లాడు. అక్కడ ఇద్దరు ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డారు. అనంతరం ఆమె అక్కడినుంచి తప్పించుకుని వచ్చింది. రైల్వే స్టేషన్‌లో ఉన్న ఆమె వద్దకు మరికొందరు వచ్చారు. వాళ్లు కూడా ఆమెను అక్కడినుంచి తీసుకెళ్లారు. వారు కూడా ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డారు. వీరిలో మొదట అత్యాచారానికి పాల్పడ్డ నిందితులు కూడా ఉన్నారు. ఈ ఘటన బుధవారం అర్ధరాత్రి 2.00 గంటల తర్వాత జరిగింది. తర్వాతి రోజు ఉదయం బాధితురాలు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు జరిపారు. అత్యాచారానికి పాల్పడ్డ ఐదుగురు నిందితుల్ని అరెస్టు చేశారు. వీరిలో ఆటో డ్రైవర్లు కూడా ఉన్నారు. ఇంకా ఎవరైనా నిందితులు ఉన్నారా అనే కోణంలో కూడా దర్యాప్తు జరుపుతున్నామని రైల్వే ఎస్పీ మంగేష్ షిండే తెలిపారు. పూర్తి స్థాయి దర్యాప్తు అనంతరం తగిన వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

ఆగ్రాలో మిస్టర్ బీస్ట్ సందడి

-తాజ్ మహల్ అందాలను తిలకించిన ప్రపంచ నెంబర్ 1 యూట్యూబర్!



న్యూఢిల్లీ సెప్టెంబర్ 25.(మహాప్రభ)

ప్రపంచ నెంబర్ 1 యూట్యూబర్ మిస్టర్ బీస్ట్ (జిమ్మీ డోనాల్డ్‌సన్) తన భార్య థియా బూయ్సన్‌తో కలిసి భారతదేశంలోని ప్రసిద్ధ చారిత్రక కట్టడమైన ఆగ్రా తాజ్ మహల్‌ను సందర్శించారు. ఈ డిజిటల్ స్టార్ దంపతుల రాకతో ఆగ్రాలో ఒక్కసారిగా సందడి వాతావరణం నెలకొంది. తూర్పు గేట్ గుండా లోపలికి వెళ్లిన ఈ జంట.. తాజ్ మహల్ మొఘల్ వాస్తుశిల్పాన్ని, పాలరాతి నగిషీలను ఎంతో ఆసక్తిగా తిలకించారు. పురావస్తు నిపుణుల సిబ్బందిని అడిగి కట్టడ విశేషాలను తెలుసుకుంటూ ఫొటోలు దిగారు. ఇక మిస్టర్ బీస్ట్ వచ్చారనే విషయం తెలుసుకున్న పర్యాటకులు, ఫ్యాన్స్ భారీగా తరలివచ్చారు. సెల్ఫీల కోసం జనం ఎగబడటంతో స్వల్ప తొక్కిసలాట వాతావరణం ఏర్పడింది. వెంటనే అప్రమత్తమైన పోలీసులు, భద్రతా సిబ్బంది ప్రత్యేక వలయంగా ఏర్పడి ఆయన్ని సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. అయితే ఈ టూర్ సమయంలో యువవన్ గౌరవ్ అనే చిన్నారి అభిమాని.. మిస్టర్ బీస్ట్‌కు తాను స్వయంగా గీసిన హ్యాండ్‌మేడ్ స్కెచ్‌బుక్‌ను బహుమతిగా ఇచ్చాడు. ఆ చిన్నారి ప్రేమను చూసి జిమ్మీ ఎంతో ఆనందించారు.

ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్ సందర్శన

-ప్రకృతి ఒడిలో విద్యార్థుల సందడి

-ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్ సందర్శన



తూప్రాన్, సెప్టెంబర్ 25.(మహాప్రభ)

ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని తూప్రాన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులు శుక్రవారం నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అటవీ ప్రాంతంలోని ప్రకృతి అందాలు, పచ్చదనం, జీవ వైవిధ్యాన్ని ఆసక్తిగా పరిశీలించారు.

అటవీ ప్రాంత సందర్శనలో భాగంగా విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ, అటవీ సంరక్షణ, జీవ వైవిధ్యం ప్రాధాన్యత, ప్రకృతి పట్ల ప్రతి ఒక్కరి బాధ్యత వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రకృతి పర్యాటక ప్రాంతాలను ప్రత్యక్షంగా సందర్శించడం ద్వారా విద్యార్థుల్లో పర్యావరణ స్పృహ పెరగడంతో పాటు తెలంగాణలోని పర్యాటక ప్రాంతాలపై ఆసక్తి పెరుగుతుందని అధ్యాపకులు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఎం.ఏ. ప్రభావతి మాట్లాడుతూ.. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా విద్యార్థులు నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్‌ను సందర్శించడం ఆనందంగా ఉందన్నారు. పుస్తకాల్లో చదివే ప్రకృతి, పర్యావరణ అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించడం ద్వారా విద్యార్థులకు మరింత అవగాహన కలుగుతుందని తెలిపారు. పర్యాటక ప్రదేశాలను సందర్శించడంతో పాటు వాటి పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని, ప్రకృతి సంపదను కాపాడటం మనందరి కర్తవ్యమని ఆమె పేర్కొన్నారు. నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్ సందర్శనను విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా, ఆనందంగా ఆస్వాదించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నేపాల్‌లో మరోసారి హై అలర్ట్

-ప్పొంగుతున్న బాగమతి నది..

-పొంచి ఉన్న వరద ముప్పు..

న్యూఢిల్లీ సెప్టెంబర్ 25.(మహాప్రభ)

ఇటీవలే భారీ వరదలకు అతలాకుతలమైన నేపాల్ మరోసారి ప్రమాదం అంచున ఉంది. స్థానిక బాగమతి నది ఉప్పొంగుతుండటంతో వరద ముంచుకొస్తుందేమోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. నేపాల్‌లో ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో అనేక నదుల్లో నీటి ప్రవాహం భారీగా పెరిగింది. ముఖ్యంగా బాగమతి నదికి భారీ వరద నీరు చేరడంతో ఉప్పొంగి ప్రవహిస్తోంది.నదీ తీరంలోని అనేక ఇండ్లను తాకుతూ నీళ్లు ప్రవహిస్తున్నాయి. ఇంకొంచెం నీటి ప్రవాహం పెరిగితే, ఒడ్డున ఉన్న ప్రాంతాలను వరద ముంచెత్తే అవకాశం ఉంది. అందుకే, ప్రభుత్వం హైఅలర్ట్ ప్రకటించింది. శుక్రవారం పరిస్థితి ఆందోళనకరంగా



ఉంది. భారీ వర్షాలకు కొండ చరియలు కూడా విరిగిపడే అవకాశం ఉంది. రాజధాని ఖాట్మండ్, ఇతర ప్రాంతాలను కలిపే రహదారులపై నీరు ప్రవహిస్తోంది. ఈ ప్రాంతాల్లోనే వరదలు, కొండచరియల ముప్పు పొంచి ఉంది. పృథ్వి హైవే, బీపీ హైవే, కంటి లోక్‌పాత్ హైవేలు అనేక చోట్ల నీట మునిగాయి. రోడ్లపై వరద నీరు చేరడంతోపాటు, కొన్ని చోట్ల కొండ చరియలు విరిగి పడటంతో రహదారులు స్తంభించాయి. దీంతో వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఒకపక్క బాగమతి నది ఉప్పొంగుతుంటే.. మరోపక్క భారీ నుంచి అతి భారీవర్షాలు పడే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అలాగే, రోషి నది కూడా ఉప్పొంగి ప్రవహిస్తోంది. దీంతో అనేక చోట్ల రోడ్లు కొట్టుకుపోయాయి. ఈ నేపథ్యంలో అధికారులు ట్రాఫిక్‌ను మళ్లించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. సెప్టెంర్ 25-27 వరకు భారీ వర్షాలు పడుతాయని, వరదలు, కొండ చరియలు విరిగిపడటానికి అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. ఈ పరిస్థితిని ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమీక్షిస్తోంది.

ఆ వరదలు హిమాలయన్ సునామీ..

యూఎన్ అసెంబ్లీలో నేపాల్ ప్రధాని

న్యూయార్క్: సెప్టెంబర్ 25.(మహాప్రభ)

ఇటీవల నేపాల్‌లో కొండచరియలు విరిగిపడి.. బొటేకోశి-త్రిశూలీ నది ఉప్పొంగిన విషయం తెలిసిందే. ఆ జల విలయం వల్ల సుమారు మూడు వేల మంది మరణించారు. ఈ ఘటన గురించి నేపాల్ ప్రధాని బాలేంద్ర షా .. ఐక్యరాజ్యసమితి ప్రసంగంలో ప్రస్తావించారు. ఆ విపత్తును ఆయన హిమాలయన్ సునామీగా వర్ణించారు. హిమాలయాల్లో వాతావరణ సంక్షోభం ఏర్పడిందని, దీన్ని ఓ దూరపు సమస్యగా చూడవద్దు అని ఆయన అన్నారు. 81వ జనరల్ అసెంబ్లీలో ఆయన ప్రసంగిస్తూ.. హిమాలయాల్లో వచ్చిన జల ప్రళయం యావత్ ప్రపంచానికి వార్నింగ్ ఇచ్చిందన్నారు.అక్కడ ఇటీవల సంభవించిన వరదలను హిమాలయన్ సునామీగా ఆయన అభివర్ణించారు. బండరాళ్లు, బురదలో అనేక మంది మిస్సయ్యారని, ఇది తీవ్ర



విషాదాన్ని మిగిల్చిందన్నారు. బోటెకోశి-త్రిశూలీ విషాదం కేవలం లోకల్ ట్రాజిడీ కాదన్నారు. నేపాల్ ఇచ్చిన సందేశం.. యావత్ మానవాళికి వార్నింగ్ అన్నారు. వాతావరణ సమస్యలు ఎలా జాతీయ విపత్తుగా మారుతుందో తాజా విధ్వంసాన్ని గమనిస్తే స్పష్టం అవుతుందన్నారు. నేపాల్ వరదల్లో కనీసం 1400 మంది మరణించినట్లు ఆయన కన్ఫర్మ్ చేశారు. మరో ఆరు వేల మంది మిస్సింగ్‌లో ఉన్నారన్నారు. ఓ అతిపెద్ద విపత్తు.. ఎన్నో ఏళ్ల అభివృద్ధిని తుడిచి పెట్టేస్తుందని ప్రధాని బాలేంద్ర షా అన్నారు. ప్రమాదకరంగా మారిన వాతావరణంతో.. హిమాలయాల్లోని జీవజాలం దెబ్బతింటోందన్నారు. పెర్మాఫ్రోస్ట్ కరిగిపోవడం, కొండలు అస్థిరంగా మారడం, కొండ చరియలు విరిగిపడడం, వరదలు, బురద .. అన్నీ ప్రమాదకరంగా మారినట్లు చెప్పారు. ఇది ఒక ప్రాంతానికి లేదా దేశానికి చెందిన అంశం కాదు అని, ఎందుకంటే నీళ్లు, విపత్తులు దేశ సరిహద్దులు దాటుతాయని పేర్కొన్నారు. వాతావరణ మార్పులు అనేవి సరిహద్దులను గుర్తించవని, గ్లేసియర్లు.. వరదలు.. స్టాంప్ చేసిన వీసాతో రావు అని అన్నారు. వాతావరణ సమస్యలను పరిష్కరించేందుకు భారత్, చైనా దేశాలు సహకరించాలని ఆయన కోరారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి.

-కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు సమన్వయంతో పనిచేయాలి

-దిశ సమావేశంలో ఎంపీ రఘునందన్ రావు

మెదక్ జిల్లా -25సెప్టెంబర్ (మహాప్రభ).

మెదక్ జిల్లాలో కేంద్ర ప్రభుత్వ నిధులతో అమలవుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు వాటి ఫలాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు అధికారులను ఆదేశించారు.

శుక్రవారం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశా)సమావేశానికి ఎంపీ రఘునందన్ రావు అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో జిల్లాలో అమలవుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల పురోగతిని శాఖల వారీగా సమీక్షించారు.

సమావేశంలో ప్రధానంగా గ్రామీణాభివృద్ధి, రహదారులు, తాగునీరు, పారిశుధ్యం, విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి హామీ పథకం, గృహ నిర్మాణం, విద్యుత్, మహిళా మరియు శిశు సంక్షేమం, సామాజిక సంక్షేమం, పంచాయతీరాజ్, మున్సిపల్ అభివృద్ధి తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.

కేంద్ర ప్రభుత్వ పథకాల కింద జిల్లాకు మంజూరైన నిధులు, చేపట్టిన పనులు, పూర్తయిన పనులు, పురోగతిలో ఉన్న పనులు, పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలను ఎంపీ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ప్రజలకు నేరుగా ప్రయోజనం చేకూర్చే పథకాల అమలులో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు



తీసుకోవాలని సూచించారు.

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు, పారిశుధ్యం, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు తదితర సౌకర్యాలపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఎంపీ సూచించారు.రామ్ జీ బి వి పథకం ద్వారా చేపడుతున్న పనులు నాణ్యతా ప్రమాణాలతో ఉండేలా చూడాలని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఉపాధి అవకాశాలు కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టే అభివృద్ధి పనులు ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం కలిగించేలా ప్రణాళికాబద్ధంగా ఉండాలని సూచించారు.విద్యా రంగంపై సమీక్షిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్యార్థుల హాజరు, తాగునీరు, మరుగుదొడ్లు తదితర సదుపాయాలను నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అవసరమైన చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు సులభంగా అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు.

తాగునీటి పథకాల పురోగతిని సమీక్షించిన ఎంపీ, ప్రతి గ్రామానికి సురక్షితమైన తాగునీరు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. నీటి సరఫరాలో సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే పరిష్కరించే విధంగా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసినప్పుడే అభివృద్ధి కార్యక్రమాలు లక్ష్యాలను చేరుకుంటాయని ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా జిల్లాకు అందుతున్న నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుని అభివృద్ధి పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు.

సమావేశంలో జిల్లాలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల పురోగతిపై శాఖల వారీగా అధికారులు నివేదికలు సమర్పించారు. పెండింగ్‌లో ఉన్న పనులకు సంబంధించిన కారణాలను తెలుసుకుని, వాటిని త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఎంపీ సూచించారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తూ, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు కృషి చేయాలని ఎంపీ రఘునందన్ రావు అన్నారు.జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. అధికారుల సమన్వయంతో పథకాలు ప్రజలకు అందేలా చూడలన్నారు. ఎంపీ రఘునందన్ రావు సూచించిన ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని, వచ్చే దిశ మీటింగ్ వరకు పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలన్నారు.

ఈ సమావేశంలో డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు , జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డీఎఫ్ఓ జోజి, జిల్లా స్థాయి అధికారులు, దిశా కమిటీ సభ్యులు

ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కేదార్‌నాథ్‌లో 5 నెలల్లోనే 50.30 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు

డెహ్రాడూన్: సెప్టెంబర్ 25.(మహాప్రభ)

జ్యోతిర్లింగ క్షేత్రం కేదార్‌నాథ్ కు భక్తులు తాకిడి పెరిగింది. అలాగే ఆ ఆలయం వద్ద జమ కూడుతున్న వ్యర్థాలు కూడా పెరిగినట్లు తెలుస్తోంది. గడిచిన 5 నెలల్లోనే కేదార్‌నాథ్ వద్ద సుమారు 50.30 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు జనరేట్ అయినట్లు గుర్తించారు. ఏప్రిల్ నుంచి ఆగస్టు మధ్యనే ఆ స్థాయిలో వ్యర్థాలు ఉన్నాయి. ఇది గత ఏడాది సీజన్‌తో పోలిస్తే రెండున్నర రెట్లు ఎక్కువ అని తేల్చారు. అమిత్ గుప్తా అనే ఆర్టీఐ కార్యకర్త వేసిన ప్రశ్నకు స్థానిక గ్రామ పంచాయతీ ఈ సమాధాన్ని చెప్పింది. 2023లో 32.58 మెట్రిక్



టన్నులు, 2024లో 26.10 మెట్రిక్ టన్నులు, 2025లో 21.40 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు జనరేట్ అయినట్లు నగర పంచాయతీ పేర్కొన్నది. గడిచిన మూడేళ్లతో పోలిస్తే, గత అయిదు నెలల్లోనే అధిక స్థాయిలో వ్యర్థాలు జమ అయినట్లు తేల్చారు. ఓ నివేదిక ప్రకారం ఈ ఏడాది కేదార్‌నాథ్‌లో ఇప్పటి వరకు 20 మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు జనరేట్ అయినట్లు తెలుస్తోంది. దీంట్లో 18.5 మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్‌ను ప్రాసెస్ చేశారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 15 లక్షల మంది యాత్రికులు కేదార్‌నాథ్‌ను సందర్శించారు.

గంగమ్మ ఒడికి ఖైరతాబాద్ గణనాథుడు



(మొదటి తరువాయి)

ఎన్టీఆర్ మార్గ్ వైపు ఉన్న క్రేన్ నంబర్ 4 వద్ద బడా గణేశుడి నిమజ్జనం విజయవంతంగా పూర్తయింది.ఉదయం 9 : 30 గంటలకు ఖైరతాబాద్‌లో శోభాయాత్ర ప్రారంభమైంది. సెన్సేషన్ థియేటర్, రాజ్‌దూత్ చౌరస్తా, టెలిఫోన్ తెలంగాణ తల్లి చౌరస్తా, ఎన్టీఆర్ మార్గ్ మీదుగా ఈ శోభాయాత్ర కొనసాగింది. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజల అనంతరం మధ్యాహ్నం 2:30 గంటలకు హుస్సేన్ సాగర్‌లో భారీ క్రేన్స్ సాయంతో నిమజ్జనం చేశారు.
ఖైరతాబాద్ గణనాథుడి చివరి రూపాన్ని చూసేందుకు, నిమజ్జన వేడుకను వీక్షించేందుకు రాష్ట్రాల నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు హుస్సేన్ సాగర్, ట్యాంక్ బండ్ పరిసరాలకు తరలివచ్చారు. నిమజ్జనం ప్రశాంతంగా ముగిసేందుకు వీలుగా హైదరాబాద్ పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టడమే కాకుండా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం నిఘా పెట్టారు.

ఇరాన్‌పై సైనిక చర్య సరైందే..!

- ఇరాన్‌లో మార్పు తప్పదు..
- అక్కడ చివరకు ప్రజలదే పైచేయి అవుతుంది
- దాడులను సమర్థించుకున్న ఇజ్రాయెల్ ప్రధాని
- అంతర్జాతీయ విమర్శలపై తన వైఖరికి సమర్థన
- నెతన్యాహు ప్రసంగిస్తుండగా పలు దేశాల ప్రతినిధులు వాకౌట్
- ముప్పుని యూదు వ్యతిరేకి అంటూ విమర్శలు



న్యూయార్క్:
ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఐక్యరాజ్యసమితి 81వ సర్వసభ్య సమావేశంలో తీవ్ర స్వరంతో ప్రసంగించారు. గాజా యుద్ధం, ఇరాన్‌పై సైనిక చర్యలు, ఇజ్రాయెల్‌పై వస్తున్న అంతర్జాతీయ విమర్శలపై ఆయన తన ప్రభుత్వ వైఖరిని సమర్థించుకున్నారు. ఇజ్రాయెల్‌పై అంతర్జాతీయ విమర్శలను ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. ఇరాన్ అణు సామర్థ్యాన్ని లక్ష్యంగా చేసుకుని తీసుకున్న సైనిక చర్య సరైన నిర్ణయమని పేర్కొన్నారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని ఇజ్రాయెల్ తీవ్ర ముప్పుగా భావిస్తోందని నెతన్యాహు పేర్కొన్నారు. ఇరాన్ అణు కేంద్రాలపై దాడులు చేయడం అత్యంత కఠినమైన నిర్ణయమైనప్పటికీ, ప్రధానంగా తాను తీసుకున్న సులభమైన నిర్ణయాల్లో అదొకట ని ఆయన అన్నారు. ఇరాన్‌లో మార్పు తప్పదని, చివరకు ప్రజల శక్తి అధికారంలో ఉన్నవారిపై పైచేయి సాధిస్తుందని పేర్కొన్నారు. గాజాలో ఇజ్రాయెల్‌పై వస్తున్న మారణ హోమం ఆరోపణలను కూడా నెతన్యాహు తిరస్కరించారు. ఇజ్రాయెల్ తన భద్రత కోసం పోరాడుతోందని, హమాస్ సహా ప్రాంతంలోని పలు సాయుధ సంస్థల నుంచి ముప్పు ఎదురవుతోందని ఆయన వివరించారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌తో ఇజ్రాయెల్‌కు ఉన్న భాగస్వామ్యాన్ని నెతన్యాహు ప్రశంసించారు. ఇదే సమయంలో ఇజ్రాయెల్ విధానాలను విమర్శిస్తున్న కొన్ని దేశాలు, నేతలపై కూడా ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గాజాలో తన యుద్ధాన్ని, ఇరాన్‌పై అమెరికా–ఇజ్రాయెల్ సంయుక్త దాడులను అనాగరికులపై పోరాటంగా అభివర్ణిస్తూ, అధ్యక్షుడు ట్రంప్ కంటే గొప్ప భాగస్వామి తనకు లేరని అన్నారు. తమకు మరో మార్గం లేనందున హమాస్, ఇరాన్‌లతో పోరాటం కొనసాగిస్తుందని.. ఇది కొనసాగిస్తాం అని ప్రతిజ్ఞ చేస్తూ తన తీవ్ర ధిక్కార స్వరాన్ని వినిపించారు.
నైతిక పిరికివాళ్లు బయటకు వెళ్లపోండి..
ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రసంగం ప్రారంభించగానే అరబ్, ఇస్లామిక్ దేశాలకు చెందిన పలువురు ప్రతినిధులు సభ నుంచి బయటకు వెళ్లారు. ఈ వాకౌట్‌పై స్పందించిన నెతన్యాహు.. ఇంకా నైతిక పిరికివాళ్లు ఈ సభలో ఎవరైనా ఉంటే వారు కూడా బయటకు వెళ్ళిపోవా అని వ్యాఖ్యానించారు. నెతన్యాహు ప్రసంగం సందర్భంగా చోటుచేసుకున్న వాకౌట్ అంతర్జాతీయంగా ఇజ్రాయెల్‌పై కొనసాగుతున్న విభేదాలను మరోసారి వెలుగులోకి తెచ్చింది. నెతన్యాహు ప్రసంగం కొనసాగుతున్న సమయంలో బయట్ట కూడా నిరసనలు కొనసాగాయి.

మోడీ, షాలను 'దేశద్రోహులు' అంటారా?



(మొదటి తరువాయి)
ఉపయోగించడం దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు.
రాహుల్ గాంధీ ఉపయోగించిన భాష ప్రజాస్వామ్య రాజకీయాల్లో అనుచితమని బీజేపీ నాయకులు విమర్శించారు. ప్రధానమంత్రి, హోంశాఖమంత్రి వంటి రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్న వ్యక్తులను ఉద్దేశించి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం రాజకీయ చర్చ స్థాయిని తగ్గిస్తుందని వారు పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలకు రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.
కిషన్ రెడ్డి తన స్పందనలో కోట్లాది మంది ప్రజలు ఓటు వేసి ఎన్నుకున్న నాయకులపై వ్యక్తిగతంగా తీవ్ర పదజాలం ఉపయోగించడం సరికాదని పేర్కొన్నట్లు వచ్చిన వార్తా కథనాల్లో ఉంది. వరుస ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎదురైన పరాజయాల నేపథ్యంలో రాహుల్ గాంధీ అసహనంతో ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అయితే, 'మానసిక స్థితి' లేదా 'మతిస్థిమితం కోల్పోవడం' వంటి వ్యాఖ్యలు కిషన్ రెడ్డి చేసిన రాజకీయ విమర్శలుగా మాత్రమే చూడాలి; వాటిని నిర్ధారిత వాస్తవాలుగా పరిగణించడానికి ఆధారం లేదు.
ఈ వివాదం మధ్య రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై పోలీసు ఫిర్యాదు కూడా నమోదైంది. 2026 మే 20న ఢిల్లీలో ఒక బీజేపీ యువమోర్చా ప్రతినిధి రాహుల్ గాంధీపై ఫిర్యాదు చేసి, ప్రధానమంత్రి, హోంశాఖమంత్రిని ఉద్దేశించి 'గద్దార్' పదాన్ని ఉపయోగించడం రాజ్యాంగ పదవుల గౌరవాన్ని దెబ్బతీస్తుందని ఆరోపించారు.

పార్టీలు మారిన 111 ఎంపీలు, ఎమ్మెల్యేలు

-దేశంలో 2022-26 మధ్య జోరుగా పార్టీ ఫిరాయింపులు
-అతి పెద్ద లబ్ధిదారులుగా ఎన్‌పీఎఫ్, బీజేపీ



న్యూఢిల్లీ,
గడచిన నాలుగేండ్లలో(2022–26 మధ్య) పార్లమెంట్ లేదా రాష్ట్ర శాసనసభలకు జరిగిన ఎన్నికల్లో గెలిచిన తర్వాత 111 మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు పార్టీలు మారారని అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్(ఏడీఆర్) నివేదిక పేర్కొంది. 26 మంది లోక్‌సభ సభ్యులు, ఏడుగురు రాజ్యసభ సభ్యులు, 78 మంది ఎమ్మెల్యేలు పార్టీలు మారినట్టు గణాంకాలు పేర్కొన్నాయి. ఇందులో వ్యక్తిగత పార్టీ మార్పులు, పార్టీ విలీనాలు, రాజీనామా అనంతరం ఉప ఎన్నికల్లో విజయం సాధించడం, అలాగే అనర్హత వేటు పడిన తర్వాత ఉప ఎన్నికల్లో గెలవడం వంటి అంశాలు ఉన్నాయి.అధికారంలో ఉన్న నేషనలిస్ట్ డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీ(ఎన్‌డీపీపీ), నాగా పీపుల్స్ ఫ్రంట్(ఎన్‌పీఎఫ్) మధ్య జరిగిన రాజకీయ పునరేకీకరణకు ప్రధానంగా ముడిపడి ఉన్న ఎమ్మెల్యేలకే చెందిన 32 కేసులతో నాగాలాండ్ ఈ జాబితాలో అగ్రస్థానంలో నిలిచింది. అత్యధిక సంఖ్యలో కేసులు పశ్చిమ బెంగాల్‌లో నమోదయ్యాయి. ఎన్‌పీఎఫ్, బీజేపీ, ఎన్‌సీపీఐ కలిసి మొత్తం 111 మంది ఫిరాయింపుదారులలో 81 మందిని తమలో కలుపుకున్నాయి. ఇది సుమారు 73 శాతానికి సమానం. నాగాలాండ్, పశ్చిమ బెంగాల్‌తో పాటు తెలంగాణలోనూ తొమ్మిది కేసులు నమోదయ్యాయి. ఇందులో మొదట భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) అభ్యర్థులుగా ఎన్నికైన ఎమ్మెల్యేలే పార్టీ మారగా కాంగ్రెస్ ప్రధాన లబ్ధిదారుగా నిలిచింది. గోవాలో 8 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీజేపీలో చేరగా, పంజాబ్‌లో కూడా ఆప్‌కు చెందిన 8 మంది పార్టీ మారారు. మహారాష్ట్రలో 6 కేసులు నమోదయ్యాయి. వీరంతా మొదట శివసేన(యూబీటీ) అభ్యర్థులుగా లోక్‌సభకు ఎన్నికై ఆ తర్వాత ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనలో చేరిన ఎంపీలే. మేఘాలయాలో 6, మణిపూర్‌లో 5 ఎమ్మెల్యే కేసులు నమోదు కాగా అరుణాచల్ ప్రదేశ్, గుజరాత్‌లో నాలుగేసి చొప్పున కేసులు నమోదయ్యాయి. హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్‌లో రెండేసి కేసులు ఉండగా కర్ణాటక, మధ్యప్రదేశ్, సిక్కిం, ఉత్తర్ ప్రదేశ్‌లో ఒక్కో కేసు నమోదైంది. ఢిల్లీలో ఒక రాజ్యసభ సభ్యుడు పార్టీ మారారు. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్‌లో పార్టీ మారిన ఆ 20 మంది ఎంపీలు మొదట తృణమూల్ కాంగ్రెస్ అభ్యర్థులుగా ఎన్నికై ఆ తర్వాత నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా(ఎన్‌సీపీఐ)లో చేరారు. ఇది వ్యక్తిగత ఫిరాయింపు కాదని, పార్టీ విలీనమని ఆ ఎంపీలు పేర్కొన్నారు.

రేవంత్‌రెడ్డికి ప్రతిష్ఠాత్మక అవార్డు

(మొదటి తరువాయి)
సామాన్య ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న వినూత్న కార్యక్రమాలు, సీఎం రేవంత్ రెడ్డి దూర దృష్టితో కూడిన నాయకత్వాన్ని గుర్తిస్తూ సీఎం రేవంత్ రెడ్డిని ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు ఫౌండేషన్ వర్కింగ్ చైర్మన్, నిలంబూర్ ఎమ్మెల్యే ఆర్యాదాన్ షౌకత్ తెలిపారు. నిలంబూర్‌తో పాటు కేరళలో కాంగ్రెస్ పార్టీకి ఆయన ఒక బలమైన శక్తిగా నిలిచారని అన్నారు.
ఆర్యాదాన్ ముహమ్మద్ పేరుతో ఏర్పాటు చేసిన అవార్డును అందుకోవడం తనకు ఎంతో గౌరవంగా ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. కేరళ వెలుపల నుంచి ఈ పురస్కారానికి ఎంపికైన తొలి వ్యక్తిగా నిలవడం మరింత ప్రత్యేకమని చెప్పారు. కాంగ్రెస్ కార్యకర్తగా, రాహుల్‌గాంధీ నాయకత్వంలోని బృందంలో ఒక కార్యకర్తగా తాను ఈ అవార్డును స్వీకరిస్తున్నానని చెప్పారు. కేరళకు రావడం తనకు ఎప్పుడూ సంతోషంగా ఉంటుందని రేవంత్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో చేపట్టిన భారత్ జోడో యాత్ర సమయంలోనూ, కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలోనూ ఇక్కడికి వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రతీసారీ కేరళ ప్రజలు తనకు ఆత్మీయ స్వాగతం పలికారు ని చెప్పారు. లౌకికవాదానికి అండగా నిలుస్తూ కాంగ్రెస్, ఆ పార్టీ నాయకులకు మద్దతు ఇస్తున్న కేరళ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.
దేశవ్యాప్తంగా సంఘ్ పరివార్ సారథ్యంలో ని బీజేపీ ప్రభుత్వం భారతాన్ని మతం పేరిట విభజిస్తోంది... గాంధీ పరివార్ మాత్రం భారత ఐక్యతకు కృషి చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. భారత ఆత్మ (ఐడియా ఆఫ్ ఇండియా)కు రాహుల్ గాంధీ దేశమంతా తిరుగుతున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. ఇక కేరళ రాజకీయాలకు దేశ రాజకీయాల్లో ప్రత్యేక ప్రాధాన్యం ఉందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. వాతావరణ నిపుణులు రుతుపవనాల కోసం కేరళ వైపు ఎలా చూస్తారో... దేశ రాజకీయాలను అర్థం చేసుకునే విషయంలోనూ కేరళను ఒక సంకేతంగా చూడవచ్చని అన్నారు. కేరళలో చోటుచేసుకున్న పలు రాజకీయ పరిణామాలను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఆర్యాదాన్ ముహమ్మద్ తన జీవితాంతం స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, రాజ్యాంగ పరిరక్షణ కోసం పని చేశారని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం దేశంలో మతతత్వ శక్తుల నుంచి ప్రమాదం ఉందని ఆయన వ్యాఖ్యానించారు. బీజేపీపై తీవ్ర రాజకీయ విమర్శలు చేశారు. స్వేచ్ఛ, లౌకికవాదం, రాజ్యాంగ విలువలను కాపాడుకోవడమే ఆర్యాదాన్ ముహమ్మద్‌కు నిజమైన నివాళి అని అన్నారు.
దేశ ప్రజాస్వామ్యంలో ఓట్ల దొంగతనం, పార్టీల దొంగతనం, ఎన్నికల గుర్తుల దొంగతనం, నిధుల దొంగతనం జరుగుతోందంటూ తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, కేంద్రంలోని అధికార బీజేపీ ప్రభుత్వాన్ని పరోక్షంగా ఆరోపించారు. యువత భవిష్యత్తును దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ప్రజాస్వామ్యానికి పునాదిగా ఉన్న ఓటు హక్కును కాపాడాల్సిన అవసరం ఉందని అన్నారు. కేరళను దేశ రాజకీయాలకు బెల్‌వెదర్ (మార్పుకు ఒక సూచిక) రాష్ట్రంగా అభివర్ణిస్తూ.. ఇక్కడ మొదలైన కాంగ్రెస్ గాలి దేశంలోని ప్రతి రాష్ట్రానికీ విస్తరించాలని ఆకాంక్షించారు. "కేరళ నుంచి మొదలైన కాంగ్రెస్ గాలిని దేశవ్యాప్తంగా తుఫానుగా మార్చాలి" అని పిలుపునిచ్చారు.
ఁ కేరళ వేదికగా తెలంగాణ పాలనకు గుర్తింపు
ఁ ఆర్యాదాన్ ముహమ్మద్ పేరుతో ఏర్పాటు చేసిన పురస్కారం కేరళ వెలుపల నుంచి ఎంపికైన రేవంత్‌రెడ్డికి దక్కడం రెండు రాష్ట్రాల రాజకీయ సంబంధాల దృష్ట్యా ప్రాధాన్యం సంతరించుకుంది. ముఖ్యంగా రైతులు, వెనుకబడిన వర్గాలు, ఇతర సామాజిక వర్గాలు, సామాన్య ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలను అవార్డు ఎంపికకు కారణాలుగా ఫౌండేషన్ పేర్కొనడం గమనార్హం.

బురద రాజకీయాలు మానండి.. సాగుకు నీళ్లివ్వండి

(మొదటి తరువాయి)
పెట్టే ప్రసక్తేలేదని హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో 141 టీఎంసీల సామర్థ్యం రిజర్వాయర్లను ఏర్పాటు చేశారు. గోదావరిలో వరద వచ్చినప్పుడు ఆ నీటిని ఉడిసిపట్టి రిజర్వాయర్లను నింపితే రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. నీళ్లు అందక పంటలు ఎండిపోతుంటే కాంగ్రెస్ పాలకులు ప్రాజెక్టుల మీద రాజకీయాలు చేస్తూ పంటలు ఎండగొడుతున్నారని విచారం వ్యక్తం చేశారు. గోదావరి జలాలను లిఫ్ట్ చేయకుండా చోద్యం చూస్తున్నారని విమర్శించారు. ఒకవైపు గోదావరిలో వరద ప్రవాహం కొనసాగుతుంటే, మరోవైపు అన్నపూర్ణ రిజర్వాయర్, రంగనాయక సాగర్ రిజర్వాయర్ డెడ్ స్టోరేజీలో ఉండటం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఇప్పటికైనా గోదావరి వరదజలాలను సద్వినియోగం చేసుకునేలా ఆన్ ఆఫ్ పద్ధతిలో కాకుండా 24 గంటలపాటు అన్ని మోటార్లను నడిపి జలాశయాలను నింపాలని డిమాండ్ చేశారు.
మల్లన్న సాగర్‌లో అడుగంటిన నీటి నిల్వలు
మల్లన్న సాగర్ రిజర్వాయర్‌లో ప్రస్తుతం 13 టీఎంసీలు మాత్రమే ఉన్నాన్నారు. ఇక్కడ 50 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం అందుబాటులో ఉంది. మల్లన్న సాగర్ నిండుకుండలా మారితే హైదరాబాద్ తాగునీటి అవసరాలతోపాటు, మీరు చెబుతున్న మూసీ ప్రాజెక్టుకు కూడా ఇక్కడ నుంచి నీటిని తరలించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్‌లోనూ 15 టీఎంసీలకు కేవలం 6 టీఎంసీలే ఉన్నాయి. ఇక్కడికి సైతం నీటిని ఎత్తిపోస్తే యాదాద్రి భువనగిరి జిల్లాలోని బస్వాపూర్, గంధమల్ల రిజర్వాయర్లకు ప్రయోజనం చేకూరుతుంది. ఎల్ఎండి పరిధిలో నీటి ఎత్తిపోతలు ప్రారంభిస్తే మిడ్ మానేరు సహా అన్నపూర్ణ, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, గంధమల్ల బస్వాపూర్ రిజర్వాయర్లకు నీటిని తరలించడంతో పాటు హైదరాబాద్ తాగునీటి అవసరాలకు కూడా పూర్తి పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఈ రిజర్వాయర్లను నింపడంతో 5 లక్షల ఎకరాల సాగు విస్తీర్ణానికి దోహదం చేసినట్లవుతుందని పేర్కొన్నారు. మిడ్ మానేరు దిగువన ఉన్న లోయర్ మానేరు డ్యాం (ఎల్.ఎం.డి.)లో ప్రస్తుతం 11 టీఎంసీలు ఉన్నాయని, ఇక్కడికి నీటిని తరలిస్తే కరీంనగర్, వరంగల్ జిల్లాల సాగు, తాగునీటి అవసరాలు తీరుతాయి. పెద్దపల్లి, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, సిద్ధిపేట, మెదక్, యాదాద్రి భువనగిరి, మేడ్చల్–మల్కాజ్ గిరి, హైదరాబాద్ జిల్లాల్లోని రైతులు, ప్రజలకు ఎంతో మేలు చేసిన వారవుతారని సూచించారు. రంగనాయకసాగర్‌లో నీళ్లు లేకపోవడంతో పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ నిర్వహణ ఇబ్బందిగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితితో పామ్ ఆయిల్ సాగు చేస్తున్న రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని పేర్కొన్నారు.

మూడేండ్ల బాలికకు 60 ఏండ్ల వృద్ధుడితో పెండ్లి!

-పాకిస్థాన్‌లో కలకలం..
రూ.25 లక్షల కోసం బాలిక తండ్రి వివాహం కుదిర్చినట్లు ఆరోపణలు
-బలూచిస్థాన్‌లో మూడేండ్ల బాలికకు వృద్ధుడితో వివాహం
-60 ఏండ్ల సలాహుద్దీన్‌తో పెండ్లి జరిగినట్లు అధికారులు వెల్లడి
-రూ.25 లక్షల పాకిస్థానీ కరెన్సీ కోసం వివాహం కుదిర్చినట్లు ఆరోపణలు
-బాలిక తండ్రి అబ్దుల్ బాకీని అరెస్టు చేసిన అధికారులు
-పోలీసులకు చిక్కకుండా పరారీలో ఉన్న సలాహుద్దీన్
-వధువు ధర చెల్లించకపోవడంతో వివాహం కాగితాలకే పరిమితం
-వష్తన్ సమాజంలో కొనసాగుతున్న 'వాల్వర్' సంప్రదాయం
-సంప్రదాయం దుర్వినియోగంపై తీవ్ర చర్చకు దారితీసిన ఘటన



ఇస్లామాబాద్:
పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్‌లో మూడేండ్ల బాలికను 60 ఏండ్ల వృద్ధునికి ఇచ్చి పెండ్లి చేసిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. బాలిక తండ్రి అబ్దుల్ బాకీ.. రూ. 25 లక్షల పాకిస్థానీ కరెన్సీ కోసం ఈ వివాహం కుదిర్చినట్లు ఆరోపణలున్నాయి. బాలిక తండ్రిని అరెస్ట్ చేయగా, 60 ఏండ్ల సలాహుద్దీన్ పరారీలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. అయితే వధువు ధర(వాల్వర్) చెల్లించకపోవడంతో ఈ వివాహం ప్రస్తుతం కాగితాలకే పరిమితమైనట్లు సమాచారం. వష్తన్ సమాజంలో 'వాల్వర్' అనే సంప్రదాయం ఉంది. ఇందులో వరుడు లేదా అతని కుటుంబం వధువు కుటుంబానికి డబ్బు చెల్లిస్తుంది. అయితే బాలికకు సంబంధించిన ఈ ఘటనతో ఈ సంప్రదాయం దుర్వినియోగంపై చర్చ మొదలైంది

బ్రహ్మోస్‌తో పాక్‌కు నిద్రలేదు

లక్నో
ఉత్తర్‌ప్రదేశ్‌లో తయారవుతున్న బ్రహ్మోస్ క్షిపణులు పాకిస్థాన్‌కు కునుకులేకుండా చేస్తున్నాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఇది రాష్ట్రంలో జరుగుతున్న పరివర్తనకు ఒక ప్రధాన సూచిక అని షా అన్నారు. అమేథీలో తయారవుతున్న ఏకే-203 అసాల్ట్ రైఫిల్స్ నక్సలైట్లు, ఉగ్రవాదులకు నిద్రలేకుండా చేస్తున్నాయన్నారు. భారత రక్షణ రంగంలో స్వావలంబన దిశగా వేగంగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. శుక్రవారం గ్రేటర్ నోయిడాలోని ఇండియా ఎక్స్‌పో సెంటర్ అండ్ మార్ట్‌లో జరిగిన యూపీ ఇంటర్నేషనల్ ట్రేడ్ షో (యూపీఐటీఎస్) నాల్గవ ఎడిషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా షా మాట్లాడుతూ, ఉత్తర ప్రదేశ్ ఇండస్ట్రియల్ డిఫెన్స్ కారిడార్‌లోని ఝాన్సీ, చిత్రకూట్, లక్నో, ఆగ్రా, అలీగఢ్, కాన్పూర్.. ఈ ఆరు నోడ్లలోకి పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయని చెప్పారు. గతంలో రక్షణ పరికరాల కోసం ఇతర దేశాలపై ఆధారపడిన భారత్.. ఇప్పుడు సొంతంగా ఆధునిక ఆయుధ వ్యవస్థలను తయారు చేసి ఎగుమతి చేసే స్థాయికి చేరుకున్నదని చెప్పారు. భారత్–పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు, సరిహద్దు భద్రత అంశాల నేపథ్యంలో అమిత్ షా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. భారత రక్షణ సామర్థ్యం పెరుగుతున్న కొద్దీ దేశ భద్రత మరింత పటిష్టమవుతుందని ఆయన పేర్కొన్నారు.

'ఓటు బ్యాంక్ రాజకీయాలొద్దు'

(మొదటి తరువాయి)
ఆయన అన్నారు. "మహాత్మా గాంధీ జీవితాన్ని పరిశీలిస్తే, బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడటం, స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించడంతో పాటు, ఆయన ఒక గొప్ప సామాజిక సంస్కర్తగా కూడా నిలిచారని మనకు అర్థమవుతుంది. సమాజంలో ఉన్న దురాచారాలకు వ్యతిరేకంగా ఆయన ఎల్లప్పుడూ కృషి చేశారు. కాబట్టి రాజకీయ కార్యకర్తలుగా మనం కూడా ఓటు బ్యాంకుల గురించి ఆలోచించకుండా, సామాజిక సంస్కరణలు, సానుకూల మార్పు దిశగా కృషిని కొనసాగించాలి. సమాజానికి సేవ చేసేవారు గౌరవం పొందడానికి అర్హులు" అని మోడీ అన్నారు.
'అందుకే పాదాలు కడిగి ఆశీస్సులు' బి అడే సమయంలో ప్రయాగ్‌రాజ్‌లో పారిశుధ్య పనులు చేపట్టిన వారిని ప్రధాన మంత్రి మోదీ ప్రశంసించారు. వారి కృషి వల్ల కుంభమేళా పరిశుభ్రత విషయంలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని, తద్వారా దేశ గౌరవం పెరిగిందని ఆయన పేర్కొన్నారు. అందుకే భారత్ గౌరవాన్ని ఇంతగా పెంచిన వారి పాదాలను కడిగి, వారి ఆశీస్సులు పొందాలని తాను భావించినట్లు చెప్పారు. తన వ్యక్తిగత జీవితంలో 'సేవా యాత్ర' చాలా ముఖ్యమైన పాత్ర పోషించిందని, దేశంలో తాను సందర్శించని జిల్లాలు దాదాపు లేవని మోడీ చెప్పారు. చాలా జిల్లాల్లో రాత్రిపూట బస చేసే అవకాశం తనకు లభించిందని చెప్పారు. ప్రతి ప్రయాణం, అందులో పొందిన ప్రతి అనుభవం నేటికీ తనకు గురువులా మార్గనిర్దేశం చేస్తూనే ఉన్నాయని మోడీ తెలిపారు. ఆ ప్రయాణాలు తనకు ఎంతో నేర్పించాయని అన్నారు. మోడీ 76వ పుట్టినరోజున అంటే సెప్టెంబర్ 17న వాద్‌నగర్, వారణాసిలో మొత్తం రెండు బైక్ ర్యాలీలు ప్రారంభమయ్యాయి. అవి అక్టోబర్ 7న ముగుస్తాయి. ప్రధాన మంత్రి మోడీ 25 ఏళ్ల ప్రజా సేవను పురస్కరించుకుని వాద్‌నగర్ నుంచి వారణాసికి, వారణాసి నుంచి వాద్‌నగర్‌కు ఆ బైక్ ర్యాలీలు జరుగుతాయి. గుజరాత్‌లోని వాద్‌నగర్ మోడీ జన్మస్థలం కాగా, ఉత్తరప్రదేశ్ లోని వారణాసి 2014 నుంచి ఆయన ఎంపీగా ఎన్నుకవుతున్నారు. సేవా భావాన్ని నేరుగా క్షేత్రస్థాయికి తీసుకెళ్లేందుకు ఆ రెండు ర్యాలీలు వివిధ పట్టణాలు, జిల్లాలు, గ్రామాల గుండా సాగుతున్నాయి. తన జీవితాన్ని తీర్చిదిద్దిన విలువలను వాద్‌నగర్ తనకు అందించిందిని, ఆ విలువలకు కాశీ (వారణాసి) సేవా భావనతో కూడిన అనేక కోణాలను జోడించిందని మోడీ పేర్కొన్నారు.

ఆర్టిస్ట్ నరేందర్ ఇంట ఆత్మీయ పలకరింపు

-దేవరకద్రలో ఎంపీ డీకే అరుణ పర్యటన



దేవరకద్ర -25సెప్టెంబర్ (మహాప్రభ).

సెప్టెంబర్ 25 మహాప్రభ దేవరకద్ర నియోజకవర్గం మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు, బీజేపీ అగ్ర నాయకురాలు డీకే అరుణ దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా స్థానికంగా గుర్తింపు పొందిన ఆర్టిస్ట్ నరేందర్ స్వగృహానికి ఎంపీ విచ్చేసి, ఆయన కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించారు. ఒక కళాకారుడి ఇంటికి స్వయంగా పార్లమెంట్ సభ్యురాలు తరలిరావడం, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడం పట్ల స్థానికంగా హర్షం వ్యక్తమవుతోంది.

ఈ కార్యక్రమంలో ఎంపీ డీకే అరుణతో పాటు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డోకూర్ పవన్ కుమార్. దేవరకద్ర మున్సిపాలిటీ 4వ వార్డు కౌన్సిలర్ ఉమా రాజు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

?పార్టీ శ్రేణులకు, సామాన్య ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే ఎంపీ అరుణ.. ఇలా ఆత్మీయ సమావేశాలు నిర్వహించడం స్థానిక నాయకత్వంలో సరికొత్త ఉత్సాహాన్ని నింపుతోంది. ఈ పర్యటనలో బీజేపీ మండల అధ్యక్షుడు కృష్ణంరాజు, సీనియర్ నాయకులు యజ్ఞభూపాల్ రెడ్డి, రాచల రాజు, కొండ నాగిరెడ్డి, దొడ్ల శ్రీను, కొండ వెంకటేశ్వర రెడ్డి, కొండ అనిల్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు విశేషంగా పాల్గొన్నారు.

భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ దిష్టిబొమ్మ మెదక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగాధర్ ఆధ్వర్యంలో దహనం.



మెదక్ జిల్లా -25సెప్టెంబర్ (మహాప్రభ).

మెదక్ పట్టణంలో ప్రధాన రహదారిపై భారత ఎన్నికల కమిషనర్ భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ మెదక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందుగుల గంగాధర్ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం చేశారు.

ఎన్నికల ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్ తన సొంత నిర్ణయాలతో భారత రాజ్యాంగాన్ని తూట్లు పోడుస్తున్నాడని ఓట్లే గల్లంతొని విధానంతోనే ఒంటెద్దు పోకడలు పోతున్నారని ఈ దేశ సారోహోత్వానికి విరుద్ధమని మిగతా ఇద్దరు కమిషనర్లు వ్యతిరేకించడం స్వయం ప్రాతిపత్రికి భంగం కలుగుతుందని మెదక్ శాసనసభ్యులు డాక్టర్ మైనాంపల్లి రోహిత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ , కౌన్సిలర్లు మన్సూర్ అలీ , హౌ ఆర్ యు రాజశేఖర్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొజ్జ పవన్ , మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్ , మెదక్ మండల పార్టీ అధ్యక్షులు మార్గం నాగరాజు , హవేలి ఘన్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండారం కిరణ్ గౌడ్ , యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరశురాం గౌడ్ , నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు భరత్ గౌడ్,మైనార్టీ సెల్ చైర్మన్ సూఫీ , మాజీ కో ఆప్షన్ సభ్యులు , పట్టణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మెదక్,ఘనపూర్ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి 14- 17 సంవత్సరాల కబడ్డీ టోర్నమెంట్.



మెదక్ జిల్లా -25సెప్టెంబర్ (మహాప్రభ).

పాఠశాల క్రీడా సమాఖ్య (యస్ జి ఎఫ్)ఆధ్వర్యంలో ఈరోజు మెదక్ పట్టణం, వెస్లీ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో జిల్లా స్థాయి 14 మరియు 17 సంవత్సరాల లోపు బాలుర కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించారు.

అన్ని మండలాల నుండి 42 జట్లు 550 మంది బాలికలు ఈ పోటీలో పాల్గొన్నారు. ఈ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచిన 14 సంవత్సరాల లోపు బాలుర నుండి12 మంది 17 సంవత్సరాల లోపు బాలుర నుండి 12 మంది మొత్తం 24 మంది క్రీడాకారులతో కూడిన మెదక్ జిల్లా జట్టును ఎంపిక చేశారు. ముగింపు కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ కార్యదర్శి ఆర్ నాగరాజు పీడీల అందరితో క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ నాగరాజు పి ఇ టి ఎ టి యస్ తెలంగాణ కార్యనిర్వాహక అధ్యక్షులు, పి ఇ టి ఎ టి యస్ జిల్లా కార్యదర్శి మధుసూదన్, అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, పి డీ లు మాధవరెడ్డి, రమేష్, శేఖర్, నరేష్, సిద్ధి రాములు, శ్యామ్, రూపేందర్ పాల్గొన్నారు.

17 సంవత్సరాల లోపు బాలికల విజేతలు

1. కౌడిపల్లి మండలం
2. టేక్మాల్ మండలం
3. అల్లాదుర్గ్ మండలం

14 సంవత్సరాల లోపు బాలికలు విజేతలు

1. కౌడిపల్లి మండలం
2. పెద్ద శంకరంపేట్ మండలం
3. మెదక్ మండలం

పాలమూరుకు నీటి బాట.. పెండింగ్ ప్రాజెక్టులకు వేగం





-కరివేన వరకు పనులు పూర్తి చేసి రైతుల పొలాలకు సాగునీరు..

- తీలేర్ పంప్‌హౌస్ వద్ద అధికారులతో ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి సమీక్ష

దేవరకద్ర నియోజకవర్గం సెప్టెంబర్ 25 మహాప్రభ

పాలమూరు రైతుల సాగునీటి అవసరాలను తీర్చడమే లక్ష్యంగా పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేస్తున్నామని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి (జిఎంఆర్) అన్నారు. వచ్చే ఏడాది జూన్ నాటికి పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని కరివేన వరకు పూర్తి చేసి రైతుల పొలాలకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

దేవరకద్ర నియోజకవర్గంలోని తీలేర్ పంప్‌హౌస్‌ను ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి పరిశీలించారు. నీటి విడుదల, పంపింగ్ ప్రక్రియ, సాగునీటి పంపిణీ తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శుక్రవారం ఉదయం ఉంద్యాల పంప్‌హౌస్ నుంచి రెండు మోటార్లను ఆన్ చేసి కోయిల్‌సాగర్‌కు నీటిని విడుదల చేసినట్లు వెల్లడించారు.

కష్టకాలంలో కర్ణాటక సహకారం

తెలంగాణ రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన విజ్ఞప్తికి కర్ణాటక ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని ఎమ్మెల్యే తెలిపారు. జూరాలకు నీటిని విడుదల చేయడానికి సహకరించిన కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యంగా పాలమూరు జిల్లా రైతుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.

ప్రస్తుత పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకుంటూ రైతులకు సాగునీరు అందించడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పారు.

కరివేన వరకు పనులకు ప్రాధాన్యం

పాలమూరు రైతుల సాగునీటి కష్టాలు తనకు తెలుసని పేర్కొన్న జి. మధుసూదన్‌రెడ్డి.. రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులను ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. వచ్చే ఏడాది జూన్ నాటికి కరివేన వరకు పనులు పూర్తి చేసి సాగునీటిని రైతుల పొలాలకు అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు.

పాలమూరు ఎత్తిపోతల పథకం గతంలోనే పూర్తయి ఉంటే ప్రస్తుతం జిల్లాలో సాగునీటి విషయంలో ఇలాంటి పరిస్థితులు ఏర్పడేవి కావని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు.

వారాబందీ విధానంలో నీటి పంపిణీ

ఇటీవల వనపర్తిలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో సాగునీటి పంపిణీపై చర్చించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, అవసరాలను బట్టి వారాబందీ పద్ధతిలో ఆన్--ఆఫ్ సిస్టమ్ ద్వారా రైతులకు నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

పాలమూరు--రంగారెడ్డిపై గత ప్రభుత్వానికి ప్రశ్నలు

పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కంటే తరువాత ప్రారంభమైన కాళేశ్వరం ప్రాజెక్టు పనులను గత ప్రభుత్వం పూర్తి చేసిందని, అయితే పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో మాత్రం ఆశించిన స్థాయిలో పనులు జరగలేదని జి. మధుసూదన్‌రెడ్డి విమర్శించారు.

పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేయలేకపోయిందని ఆరోపించారు. గతంలో పాలమూరు ప్రాంతంపై చేసిన పలు హామీలను ప్రస్తావిస్తూ.. ప్రాజెక్టు పనులు ఎందుకు పూర్తి కాలేదన్న ప్రశ్నను ఆయన లేవనెత్తారు.

"అప్పుడే ఒత్తిడి తెచ్చి ఉంటే పరిస్థితి మరోలా ఉండేది"

ఉమ్మడి పాలమూరు జిల్లా నుంచి గతంలో మంత్రులు, ఎమ్మెల్యేలుగా పనిచేసిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై గట్టిగా ఒత్తిడి తెచ్చి ఉంటే పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు పనులు అప్పుడే పూర్తయ్యేవని ఎమ్మెల్యే అన్నారు.

జిల్లా రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన సమయంలో అప్పటి బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు మౌనం వహించారని ఆయన ఆరోపించారు. దీంతో పాలమూరు జిల్లాకు సాగునీటి విషయంలో తీవ్ర నష్టం జరిగిందని విమర్శించారు.

పెండింగ్ పనులకు ప్రాధాన్యం

పాలమూరు రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. సాగునీటి ప్రాజెక్టుల పనులను పూర్తి చేయడంతో పాటు అందుబాటులో ఉన్న నీటిని రైతులకు సక్రమంగా అందించేలా సమన్వయంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాలమూరు రైతులకు జరిగిన నష్టాన్ని సరిదిద్దే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని జి. మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు.

మావోయిస్టుల పేరుతో బెదిరింపు లేఖలు.. ఇద్దరి అరెస్ట్

సోషల్ మీడియా ప్రచారం కోసం లేఖలు.. వివరాలు వెల్లడించిన మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్



మెదక్ సెప్టెంబర్ 25,(మహాప్రభ)

మావోయిస్టుల పేరుతో తూప్రాన్ మున్సిపల్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎర్ర వస్త్రాలు, బెదిరింపు లేఖలు ఉంచిన ఘటనలో మెదక్ జిల్లా పోలీసులు ఇద్దరిని అరెస్టు చేశారు. నాగులపల్లి గ్రామానికి చెందిన బండ మధు (23), చింతకింది శ్రీధర్ (23)లను అరెస్టు చేసి, వారి నుంచి బైక్, రెండు మొబైల్ ఫోన్లు, నల్లరంగు రెయిన్‌కోట్, శాలువా, పెన్నులను స్వాధీనం చేసుకున్నారు. ఈ వివరాలను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ శుక్రవారం మీడియా సమావేశంలో వెల్లడించారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం.. 21/22-09-2026 అర్ధరాత్రి సుమారు 01:30 గంటలకు మాస్క్ ధరించిన వ్యక్తి తూప్రాన్ పోలీస్‌స్టేషన్‌లోకి ప్రవేశించి లేఖతో కూడిన ఎర్ర వస్త్రాన్ని రిసెప్షన్ టేబుల్‌పై ఉంచి వెళ్లిపోయాడు. బయట బైక్‌పై మరో వ్యక్తి వేచి ఉన్నాడు. అదే సమయంలో మున్సిపల్ కార్యాలయం వద్ద కూడా ఇలాంటి లేఖను ఏర్పాటు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. 16-09-2026న సీఎం రేవంత్‌రెడ్డి మేడారం పర్యటన సందర్భంగా కూడా మావోయిస్టుల పేరుతో బెదిరింపు లేఖ వెలుగుచూడటంతో ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించారు. తూప్రాన్ డీఎస్పీ నరేందర్‌గౌడ్ నేతృత్వంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి సీసీ కెమెరాల ఫుటేజ్, సాంకేతిక ఆధారాలను విశ్లేషించారు. నిందితుల కదలికలను గుర్తించి వారి ఆచూకీని తెలుసుకున్నారు. దర్యాప్తులో ప్రధాన నిందితుడు బండ మధు సోషల్ మీడియాలో ప్రచారం, ఫాలోవర్లు, వ్యూస్ పెంచుకోవాలనే ఉద్దేశంతో ఈ లేఖలు ఏర్పాటు చేసినట్లు తేలింది. మేడారం ఘటనకు ఆశించిన స్థాయిలో ప్రచారం రాకపోవడంతో తూప్రాన్‌లో మరోసారి ఇలాంటి చర్యకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. Gemini AI సహాయంతో లేఖను రూపొందించి, మార్పులు చేసి మూడు లేఖలను సిద్ధం చేసినట్లు ఎస్పీ తెలిపారు. వాటిపై 'మూజుశ-జుచీణూ=మ్రూన', 'గణపతి అన్న' పేర్లతో పాటు కొడవలి, సుత్తి గుర్తులను ఉంచారు. 21/22-09-2026 అర్ధరాత్రి మధు, శ్రీధర్ బైక్‌పై తూప్రాన్‌కు వచ్చి ముందుగా మున్సిపల్ కార్యాలయం వద్ద లేఖతో కూడిన ఎర్ర వస్త్రాన్ని కట్టారు. అనంతరం మధు మాస్క్, రెయిన్‌కోట్ ధరించి పోలీస్‌స్టేషన్‌లోకి వెళ్లి లేఖను టేబుల్‌పై ఉంచి మొబైల్ ఫోన్‌లో వీడియో చిత్రీకరించాడు. అనంతరం ఫొటోలు, వీడియోలను సన్నిహితులకు పంపినట్లు దర్యాప్తులో వెల్లడైంది. నిందితుల ఆచూకీపై అందిన సమాచారంతో 24-09-2026 సాయంత్రం సుమారు 07:00 గంటలకు నాగులపల్లి బ్రిడ్జి వద్ద ఇద్దరినీ అరెస్టు చేశారు. అదనపు ఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్ ఐపీఎస్ పర్యవేక్షణలో తూప్రాన్ డీఎస్పీ నరేందర్‌గౌడ్ నేతృత్వంలో ఎస్ఐ గంగరాజు, ప్రత్యేక బృందం, ఐటీ కోర్ సిబ్బంది దర్యాప్తు చేపట్టారు. కేసును తక్కువ సమయంలో ఛేదించిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి.

-బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి



గడ్డి అన్నారం : సెప్టెంబర్ 25 (మహాప్రభ)

పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయుల జయంతి సందర్భంగా గడ్డిఅన్నారం డివిజన్ బీజేపీ అధ్యక్షులు దాసరి జయప్రకాష్ ఆధ్వర్యంలో వివేకానంద నగర్ బస్ స్టాప్ వద్ద జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి హాజరై, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయుల చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయులు భారతీయ జనసంఘ్ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని, సమాజంలోని చివరి వ్యక్తి వరకు అభివృద్ధి ఫలాలు అందాలనే అంత్యోదయ సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లారని తెలిపారు.

ఆయన సేవా స్ఫూర్తి, దేశభక్తి, ఆలోచనా విధానం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయుల ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి బీజేపీ కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిలుకూరు రామిరెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు ఓంకార్, మురళి, భీష్మ చారి, సుజాత, సతీష్, ధనరాజ్, శ్రీకాంత్, షైక్ ఉమర్, బాబు చౌదరి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

ఆకుకూరలు కూరగాయలు లలో పోషక విలువల పై అవగాహన

- సూపర్వైజర్, డి. చిట్టెమ్మ





దేవరకొండ సెప్టెంబర్ 25 (మహాప్రభ
దేవరకొండ మండలశీ వడ్యావంపు తండా , ఉచ్చిరాళ్ళ తండా ,అంగన్వాడి కేంద్రాలలో పోషణ మాసం ప్రోగ్రాం నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ డి చిట్టెమ్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని అంగన్వాడి కేంద్రంలో అందించే ఆరోగ్య లక్ష్మీ భోజనము చేయాలని తెలియపరిచారు, తల్లుల కు శిశు సంరక్షణ పద్ధతులు,నవజాత శిశు సంరక్షణ, తల్లిదండ్రులు శిశువుల పరస్పర సంబంధాలపై అవగాహన కల్పించడమైనది, చిరు, సిరి ధాన్యాలలో గల పోషక విలువల గురించి గ్రామాలలో విరివిగా లభించే మునగా, కరేపాకు, ఆకుకూరలు, కూరగాయల లో ఉండే పోషక విలువల గురించిఅవగాహన కల్పించడమైనది తక్కువ బరువుతో ఉన్న పిల్లలకి బాలామృతం ప్లస్ అందించడం జరుగుతుందని తెలియపరిచారు... ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ టీచర్ రామకృష్ణ అంగన్వాడీ టీచర్స్ అరుణ,పార్వతీ, ఆయాలు, తల్లులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు,

పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి ఘనంగా నిర్వహించారు



దేవరకొండ సెప్టెంబర్ 25(మహాప్రభ)
దేవరకొండ: భారతీయ జనతా పార్టీ దేవరకొండ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు వస్కుల సుధాకర్ అధ్యక్షతన పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి కార్యక్రమాన్ని శుక్రవారం టీటీడీ కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ రాష్ట్ర కార్యదర్శి వనం పుష్పలత మాట్లాడుతూ, పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ భారతీయ జనసంఘ్ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని, దేశం మరియు సమాజం పట్ల అంకితభావంతో పనిచేసిన మహనీయుడని అన్నారు. సమాజంలోని చివరి వ్యక్తి అభ్యున్నతే లక్ష్యంగా ఏకాత్మ మానవతావాదం అనే గొప్ప సిద్ధాంతాన్ని ప్రతిపాదించారని తెలపారు. ఆయన చూపిన మార్గంలో ప్రతి కార్యకర్త నడుస్తూ, సమాజంలోని పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పనిచేయాలని వారుపిలుపునిచ్చారు. దేశ సేవ, సమాజ సేవ పట్ల పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆలోచనలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శులు సముద్రాల సహదేవ్ చిలక రాజు బిక్కు నేతాళ్ళ వెంకటేశ్వర్లు వనం జగదీశ్వర్ ఈడెం రవి మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు బెల్దే మాధవి ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్రం ఉదయ్.జల్ద గీతారాణి.పట్టణ కోశాధికారి నీల సుమన్.గంజి హరి.జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్ర బిక్షపతి.పున్న నాగరాజు. మునగపాటి చంద్రకళ.సంపంగి సైదులు.తిరుపతి గౌడ్ మావూరి వెంకటేష్ బీజేపీ పట్టణ నాయకులు, కార్యకర్తలు, వివిధ మోర్చాల నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొని పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ కి ఘన నివాళులు అర్పించారు.

తాటికోలులో పోషణ మాసం ఘనంగా జరిగింది.

-సి డి పి ఓ : చంద్రకళ

దేవరకొండ సెప్టెంబర్ 25(మహాప్రభ)
దేవరకొండ మండలం తాటికలు గ్రామంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ విజయ్ గౌడ్ మరియు సిడిపిఓ చంద్రకళ మాట్లాడుతూ చిరుధాన్యాలు తృణధాన్యాలు గురించి వివరించడం జరిగింది.గ్రామ సర్పంచ్ అన్ని రకాల ఆహారం తింటే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని వివరించారు. ఈ కార్యక్రమానికి సూపర్వైజర్.. రాధా ఏఎన్ఎం శోభ వాణి అంగన్వాడీ టీచర్లు.అనిత.నజీమునిషా. భవాని.శ్రీదేవి మరియు ఆశలు గ్రామంలోని తల్లులు కిశోర బాలికలు హాజరు అయినారు.





యూసుఫ్ పేటలో వైభవంగా గణేష్ నిమజ్జోత్సవం

- 11 రోజుల పూజల అనంతరం గంగమ్మ ఒడికి లంబోదరుడు:
- ఆర్య సమాజం వద్ద ఉత్సాహంగా లడ్డు వేలం పాట





పాపన్నపేట, సెప్టెంబర్ 25:(మహాప్రభ)
పాపన్నపేట మండల పరిధిలోని యూసుఫ్ పేట గ్రామంలో 11 రోజులుగా భక్తుల పూజలందుకున్న వినాయకుడు శుక్రవారం గంగమ్మ ఒడికి చేరాడు గణేష్ ఉత్సవాలను పురస్కరించుకొని గ్రామంలో ఏర్పాటు చేసిన గణనాథునికి ప్రత్యేక పూజలు, అర్చనలు, హారతులు ఘనంగా నిర్వహించారు. 11 రోజుల పాటు ఆధ్యాత్మిక శోభతో విలసిల్లిన గ్రామంలో నిమజ్జనోత్సవాన్ని పురస్కరించుకొని నిమజ్జన శోభాయాత్రను ఎంతో వైభవంగా నిర్వహించారు.
గ్రామ పుర వీధుల్లో ఘనంగా శోభయాత్ర ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో బొజ్జ గణపయ్యను అధిష్టింపజేసి, గ్రామంలోని ముఖ్యమైన పుర వీధుల గుండా నిమజ్జన శోభాయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు, భక్తులు భక్తి పాటలకు డప్పు చప్పుల డిజే సౌండ్స్ తో ఉత్సాహంగా డ్యాన్స్ చేశారు. గణపతి బప్పా మోరియా, అంటూ భక్తులు చేసిన నినాదాలు ఊరంతా హోరెత్తాయి. ఇళ్ళ ముందు మహిళలు గణనాథునికి మంగళహారతులు పట్టి, కొబ్బరికాయలు కొట్టి వీడ్కోలు పలికారు.

ఆర్య సమాజం వద్ద ఉత్సాహంగా లడ్డు వేలం పాట
శోభయాత్ర గ్రామంలోని ఆర్య సమాజం ప్రాంగణానికి చేరుకోగానే గణనాథుని దివ్య ప్రసాదమైన లడ్డు వేలం పాటను నిర్వహించారు. గ్రామస్తులు, యువకులు ఈ వేలం పాటలో అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. స్వామివారి లడ్డు ప్రసాదాన్ని దక్కించుకునేందుకు తీవ్ర పోటీ నెలకొంది. గణపయ్య లడ్డును దక్కించుకోవడం వల్ల తమ ఇంట్లో శుభాలు జరుగుతాయని, ఐశ్వర్యం ప్రాప్తిస్తుందని నమ్మకంతో భక్తులు పోటీపడి పాట పాడారు. అనంతరం వేలం పాటలో విజేతగా నిలిచిన భక్తుడిని ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి లడ్డును అందజేశారు.

చెరువులో భక్తిశ్రద్ధలతో నిమజ్జనం
వేలం పాట పూర్తయిన అనంతరం శోభాయాత్ర స్థానిక చెరువు వద్దకు చేరుకొని చెరువు గట్టు వద్ద స్వామివారికి చివరి ఘటంగా ప్రత్యేక పూజలు, హారతి సమర్పించారు. అనంతరం ఎలాంటి అసౌకర్యం కలగకుండా గ్రామస్తులంతా కలిసి వినాయక విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు, మహిళలు, యువకులు, భక్తులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీరామ్ లైఫ్ 'చదువుకో తెలంగాణ'లో ఎల్లారెడ్డి విద్యార్థినికి లక్ష నజరానా

-నియోజకవర్గ టాపర్‌గా బోనగిరి నందినికి ఘన సత్కారం



ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 25, (మహాప్రభ):
పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన ఎల్లారెడ్డి మండలం మాచాపూర్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని బోనగిరి నందినికి అరుదైన గౌరవం దక్కింది. ఎల్లారెడ్డి నియోజకవర్గ టాపర్‌గా నిలిచిన నందినికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలోని 'చదువుకో తెలంగాణ' కార్యక్రమం ద్వారా రూ.లక్ష ప్రోత్సాహకం అందజేశారు. మల్లయ్యపల్లి గ్రామానికి చెందిన బోనగిరి అంజయ్య కుమార్తె నందిని 2025--26 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో గవర్నర్ శివప్రతాప్ శుక్లా, సంస్థ ప్రతినిధుల చేతుల మీదుగా ఆమె పురస్కారాన్ని అందుకున్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు 'చదువుకో తెలంగాణ' కార్యక్రమం ద్వారా ఉపకార వేతనాలు అందిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 632 మంది విద్యార్థులను ఎంపిక చేయగా, తొలి విడతలో 134 మందికి ప్రోత్సాహకాలు అందించినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర టాపర్‌కు రూ.5 లక్షలు, రెండో స్థానానికి రూ.3 లక్షలు, జిల్లా టాపర్లకు రూ.2 లక్షలు, నియోజకవర్గ టాపర్లకు రూ.లక్ష చొప్పున ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు తెలిపారు. మొత్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన ప్రతిభావంతులైన విద్యార్థులకు రూ.2.2 కోట్ల ప్రోత్సాహకాలు అందించనున్నట్లు వెల్లడించారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ టాపర్‌గా నిలిచి రూ.లక్ష పురస్కారం అందుకున్న బోనగిరి నందినిని ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు. ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

భక్తిశ్రద్ధల నడుమ తిమ్మాపూర్‌లో గణేష్ నిమజ్జనం

-అన్నదానం, లడ్డూ వేలం..
-సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి





ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 25, (మహాప్రభ):
ఎల్లారెడ్డి మండలం తిమ్మాపూర్ గ్రామంలో సంగమేశ్వర యూత్, భజరంగ్ దళ్, బాల గణేష్ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిశాయి. నిమజ్జన కార్యక్రమంలో గ్రామ యువత, మహిళలు, చిన్నారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.నిమజ్జనానికి ముందు గ్రామంలో అన్నదానం నిర్వహించారు. అనంతరం మూడు గణేష్ మండళ్ల లడ్డూలను వేలం వేయగా భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సంగమేశ్వర యూత్ గణేష్ మండలి లడ్డు గరిష్టంగా రూ.12,500లకు పలికింది. గురువారం రాత్రి 10 గంటలకు ప్రారంభమైన శోభాయాత్ర శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగింది. యువత సంప్రదాయ కోలాటం, మహిళలు బతుకమ్మతో పాల్గొనగా, చిన్నారులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. శోభాయాత్ర మార్గంలో గ్రామ ప్రజలు పూజలు, హారతులతో గణేష్ విగ్రహాలకు స్వాగతం పలికారు. భక్తి గీతాలు, నినాదాలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.సంగమేశ్వర యూత్, భజరంగ్ దళ్, బాల గణేష్ మండలి సభ్యులు మరియు గ్రామ పెద్దల సమన్వయంతో నిమజ్జన కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులకు ఘన స్వాగతం రామావత్ రమేష్ నాయక్.

దేవరకొండ డివిజన్ సెప్టెంబర్ 25 (మహాప్రభ)
దేవరకొండ.నియోజకవర్గానికి వివిధ గురుకుల సంస్థల పాఠశాల సందర్శనార్థం శుక్రవారం దేవరకొండ, కొండమల్లేపల్లికి విచ్చేసిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మరియు సభ్యులునేనావాతరాంబాబు నాయక్, ప్రవీణ్, లక్ష్మి నారాయణ, నీలాదేవి గార్లకు ఘన స్వాగతం పలికిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామావత్ రమేష్ నాయక్.ఈ సందర్భంగా హాస్టల్ లో విద్యార్థులకు అందుతున్న భోజనం, తాగునీరు, వసతి, పారిశుద్ధ్యం.తదితరసౌకర్యాలనుపరిశీలించి,విద్యార్థుల అవసరాలు హాస్టల్ లో ఉన్నసమస్యలనుప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగాతాగునీటిసౌకర్యం, ప్రహరీ గోడ తదితర సమస్యలపై అధికారులు, ప్రజాప్రతినిధులతోచర్చించారు. సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చూపిన మార్గంలో విద్యే సమాజంలో మార్పుకు అత్యంత శక్తివంతమైన సాధనమని పేర్కొన్నారు. హాస్టల్ లో ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు కార్యక్రమంలో సబ్ కలెక్టర్, ఆర్సీవో,ప్రిన్సిపాల్,ప్రభుత్వ ఉన్నత అధికారులు, స్థానిక సర్పంచ్ తో పాటు నాయకులు రామావత్ కళ్యాణనాయక్, రామావత్ సక్రు నాయక్, జగన్ నాయక్, మూడావత్ జగ్రు నాయక్, గ్యార యాదగిరి, వెంకటయ్య,బాలు,సైదులు, ప్రవీణ్, అందుగులకేశవులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

-ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



దేవరకొండ సెప్టెంబర్ 25(మహాప్రభ)
దేవరకొండ మండలంలోని కొమ్మెపల్లి గ్రామంలోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలను ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు మౌలిక వసతులు, భోజన సౌకర్యాలు, యూనిఫాం, పుస్తకాలు ఉచితంగా అందిస్తోందని తెలిపారు. విద్యార్థులు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. పాఠశాల సిబ్బంది కూడా విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని పిలుపునిచ్చారు. అనంతరం టి పి సి సి ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ "డాక్టర్ యేకుల రాజారావు"చైర్మన్ బక్కి వెంకటయ్యను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో ప్రవేశపెట్టిన ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి మళ్లించకుండా ఆ వర్గాల అభివృద్ధి కోసం ఎస్సీ ఎస్టీ నిధులు వారికి అందే విధంగా మీరు రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఆ వర్గాలకు లబ్ధి చేరి విధంగా కృషి చేయాలని టి పి సి సి ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ డాక్టర్ యే కుల రాజారావు చైర్మన్ కి విజ్ఞప్తి చేశారు, అనంతరం ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, టీచింగ్, నాన్ టీచింగ్, సిబ్బంది టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ డాక్టర్ యే కుల రాజారావుని పూల బొకే శాలువాతో ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో డి.ఎస్.పి శ్రీనివాసరావు, సీఐ వెంకటరెడ్డి ఎస్సై, గురుకుల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక వివిధ ప్రజాసంఘాల నాయకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దేవరకద్ర టాపర్‌కు రూ.లక్ష నగదు బహుమతి

--ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని నిక్సల ప్రతిభకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రోత్సాహం





దేవరకద్ర సెప్టెంబర్ 25 మహా ప్రభ
పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటిన దేవరకద్ర జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని బొల్లమ్ నిక్సలకు అరుదైన గౌరవం దక్కింది. పదో తరగతిలో 575 మార్కులు సాధించి దేవరకద్ర నియోజకవర్గంలో ప్రథమ స్థానంలో నిలిచిన నిక్సల ప్రతిభను గుర్తించి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ రూ.లక్ష నగదు బహుమతితో ప్రోత్సహించింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించాలనే సంకల్పంతో నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ చేతుల మీదుగా నిక్సల రూ.లక్ష నగదు బహుమతిని అందుకున్నారు. ఈ సందర్భంగా నిక్సలను గవర్నర్ అభినందించి, భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని ఆశీర్వదించారు.
తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో పట్టుదలగా చదివి నియోజకవర్గ స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించిన నిక్సలకు లభించిన ఈ గుర్తింపు దేవరకద్ర ప్రభుత్వ పాఠశాలల ప్రతిభకు ప్రతీకగా నిలిచింది. నిక్సల తండ్రి బొల్లమ్ రవి. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తున్న శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థను పలువురు అభినందించారు.

గ్రామాభివృద్ధి ప్రణాళికపై సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణ

-అక్టోబర్ 2లోగా గ్రామసభలు పూర్తి చేయాలి



ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 25, (మహాప్రభ):
ఎల్లారెడ్డి మండలంలోని మీసాన్ పల్లి రైతు వేదికలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (వీజీపీపీ) తయారీపై సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎల్లారెడ్డి, నిజాంసాగర్, మహమ్మద్‌నగర్ మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ 2026 అక్టోబర్ 2లోగా ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామసభలు నిర్వహించి వీజీపీపీ తయారీ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. గ్రామ ప్రజల అవసరాలు, మౌలిక వసతులు, అందుబాటులో ఉన్న వనరులను పరిగణనలోకి తీసుకుని ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలని తెలిపారు.
375 పనుల నుంచి ఎంపిక:
వీజీపీపీలో సూచించిన 375 పనుల నుంచి గ్రామ అవసరాలకు అనుగుణంగా పనులను ఎంపిక చేసి ప్రణాళికలో చేర్చాలని అధికారులు సూచించారు. ప్రతి గ్రామంలో విలేజ్ రిసోర్స్ మ్యాప్, విలేజ్ సోషల్ మ్యాప్‌లను సిద్ధం చేయాలని పేర్కొన్నారు.
ప్రజల భాగస్వామ్యంతో ప్రణాళిక:
గ్రామ ప్రజల అవసరాలు, ప్రస్తుతం ఉన్న మౌలిక వసతులు, అభివృద్ధి అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పనులను ఎంపిక చేయాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతో రూపొందించిన ప్రణాళిక ద్వారా గ్రామాల సమగ్ర, స్థిరమైన అభివృద్ధికి చర్యలు చేపట్టాలని తెలిపారు.
ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు డీఆర్డీఓ, డీపీఓ, ఎల్లారెడ్డి, నిజాంసాగర్, మహమ్మద్‌నగర్ మండలాల ఎంపీడీఓలు, ఎంపీఓలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జన్మదిన వేళ ఆత్మీయ పలకరింపు

-ఎమ్మెల్యే జీఎంఆర్ ఆశీస్సులు అందుకున్న జంగం రవి ఆత్మీయంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన దేవరకద్ర శాసనసభ్యులు

--సంతోషం వ్యక్తం చేసిన జంగం రవి..

-హాజరైన కాంగ్రెస్ ముఖ్య నాయకులు



దేవరకద్ర:
సెప్టెంబర్ 25 మహా ప్రభ
రాజకీయాల్లో నాయకులు, కార్యకర్తల మధ్య ఉండే ఆత్మీయ అనుబంధాలు ఎప్పుడూ ప్రత్యేకమే. అలాంటి ఒక ఆత్మీయ కలయికకు దేవరకద్ర వేదికైంది. తన జన్మదినాన్ని పురస్కరించుకుని బిజెపిహెచ్ పిఎస్ సిరివాటికి చెందిన జంగం రవి బుధవారం దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్)ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూలగుచ్ఛం అందించి, ఆశీస్సులు అందుకున్నారు. తనను కలవడానికి వచ్చిన జంగం రవిని ఎమ్మెల్యే జీఎంఆర్ ఎంతో ఆప్యాయంగా పలకరించారు. రవి పుట్టినరోజును పురస్కరించుకుని ఆయనను శాలువాతో సత్కరించి, హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని, సమాజంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఆకాంక్షించారు.
జీవితంలో మరువలేని రోజు..
ఎమ్మెల్యే చూపిన ఆప్యాయత పట్ల జంగం రవి హర్షం వ్యక్తం చేశారు. తన పుట్టినరోజు నాడు సాక్షాత్తూ శాసనసభ్యుల చేతుల మీదుగా సత్కారం అందుకోవడం, వారి ఆశీస్సులు లభించడం తనకు ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. ఒక సామాన్యుడిపై ఎమ్మెల్యే జీఎంఆర్ కనబరిచిన ఈ అభిమానానికి, ప్రేమకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ శ్రేణులు, యువ నాయకత్వం సందడి చేసింది. కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు గూడూరు శేఖర్, గంజి బాలరాజ్, గోవర్ధన్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు రంజిత్ రెడ్డితో పాటు పలు గ్రామాల సర్పంచులు, పెద్ద ఎత్తున యువకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని జంగం రవికి తమ వంతుగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

కబడ్డీ క్రీడలో శ్రీవాణి శిశుమందిర్ జోరు

జిల్లాస్థాయి పోటీలకు పదో తరగతి విద్యార్థిని శ్రీలక్ష్మి ఎంపిక



దేవరకద్ర నియోజకవర్గం సెప్టెంబర్ 25 మహాప్రభ
విద్యతో పాటు క్రీడలకూ సముచిత ప్రాధాన్యం ఇస్తూ విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీస్తున్న శ్రీవాణి శిశుమందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల మరోసారి క్రీడా రంగంలో తన ప్రత్యేకతను చాటుకుంది. పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని శ్రీలక్ష్మి కబడ్డీలో సత్తా చాటి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైంది. మహబూబ్‌నగర్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి కబడ్డీ పోటీల్లో శ్రీలక్ష్మి ప్రతిభావంతమైన ఆటతీరుతో ఆకట్టుకుంది. పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి జిల్లాస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికై పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. శ్రీలక్ష్మి ఎంపిక పట్ల శ్రీవాణి శిశుమందిర్ పీడీ వరుణ్ తేజ్, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల వ్యవస్థాపకులు, కరస్పాండెంట్ చెలిమిళ్ల వసంత సుధాకర్ రెడ్డి శ్రీలక్ష్మిని అభినందించి, జిల్లాస్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు, వారి ప్రతిభకు తగిన వేదిక కల్పించేందుకు శ్రీవాణి శిశుమందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల అందిస్తున్న ప్రోత్సాహానికి శ్రీలక్ష్మి ఎంపిక మరో నిదర్శనంగా నిలిచింది. కబడ్డీ వంటి క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తూ చదువుతో పాటు క్రీడా రంగంలోనూ రాణించేలా పాఠశాల యాజమాన్యం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన మెదక్ జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్.



మెదక్ జిల్లా -25సెప్టెంబర్ (మహాప్రభ).
మెదక్: గణేష్ నిమజ్జనాల సందర్భంగా మెదక్ పట్టణంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ శుక్రవారం పర్యటించారు. పట్టణంలోని సున్నితమైన ప్రాంతాలతో పాటు గణేష్ విగ్రహాల శోభాయాత్ర మార్గాలను పరిశీలించారు. నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.శోభాయాత్ర మార్గాల్లో విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ విద్యుత్ తీగలు, ఇతర అడ్డంకులను ముందుగానే తొలగించాలని సూచించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలని, సున్నితమైన ప్రాంతాల్లో అదనపు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. శోభాయాత్రలో పాల్గొనే నిర్వాహకులు పోలీసులకు సహకరించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎస్పీ కోరారు.

గణేష్ శోభాయాత్రలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

-పెద్దచెరువు వద్ద నిమజ్జన కార్యక్రమాన్ని పరిశీలించిన పద్మ శ్రీకాంత్



ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 25, (మహాప్రభ):
ఎల్లారెడ్డి పట్టణంలో నిర్వహించిన గణేష్ శోభాయాత్రలో మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ పాల్గొన్నారు. అనంతరం పెద్దచెరువు వద్దకు చేరుకుని గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని పరిశీలించారు. శోభాయాత్రలో భక్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలు చాటారు. నిమజ్జన సమయంలో భక్తులు చెరువులోకి దిగకుండా రెండు హైడ్రా క్రేన్ల ద్వారా విగ్రహాలను నిమజ్జనం చేస్తున్నట్లు చైర్మన్ తెలిపారు. ముందస్తు జాగ్రత్తగా గజ ఈతగాళ్లను కూడా అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. నిమజ్జన ప్రాంతంలో భద్రత, పారిశుద్ధ్యం, విద్యుత్, ఇతర సౌకర్యాలను పరిశీలించి అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రజలు, గణేష్ ఉత్సవ నిర్వాహకులు అధికారులకు సహకరించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, ఎంఆర్ఓ, ఫైర్ అధికారులు, వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బాలుర (విద్యాసంస్థ) ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సబ్ కలెక్టర్



దేవరకొండ సెప్టెంబర్ 25(మహాప్రభ)
దేవరకొండ మండలంలోని కొలుమంతల్ పహాడ్ ఎం జె పి టి బి సి డబ్ల్యు ఆర్ఎస్, జెసి (బాలుర) విద్యాసంస్థ ను దేవరకొండ సబ్ కలెక్టర్ కరోలిన్ చింగ్టి యాన్ మావి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల వంటగది, పరిసరాలను పరిశీలన చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఆహార పదార్థాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తో మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు భోజనం, వసతి సదుపాయాలు సక్రమంగా కల్పించాలని సూచించారు.పాఠశాల వసతి గృహ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు

వెళ్లిరావయ్యా .. బొజ్జ గణపయ్య

ప్రత్యేక ఆకర్షణగా కళాకారుల నృత్య ప్రదర్శన



పాపన్నపేట, సెప్టెంబర్ 25 (మహాప్రభ)
పాపన్నపేట మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లోని మండపాల్లో కొలువు దీరిన బొజ్జ గణపయ్యలు శుక్రవారం గంగమ్మ తల్లి ఒడికి చేరుకున్నారు. 11 రోజుల పాటు వైభవంగా పూజలు నిర్వహించి చివరి రోజు అంగరంగ వైభవంగా నిమజ్జన శోభాయాత్రలు నిర్వహించారు. గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం గంగమ్మ ఒడికి చేర్చారు. పాపన్నపేట లోని నవయువ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ నిమజ్జన శోభాయాత్రలో కళాకారుల కోలాటం నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. నెహ్రూ ప్రాంతం భక్తులతో భక్తజన సంద్రంగా మారింది. వెళ్లిరా బొజ్జ గణపయ్య .. మళ్లీ రావయ్యా .. అంటూ ఘనంగా వీడ్కోలు పలికారు. యువజన సంఘాల సభ్యులు,గ్రామస్తులు,మహిళలు,యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



గణేష్ నిమజ్జనోత్సవంలో భక్తులకు అన్నదానం చేసిన భవాని ప్రవీణ్ కుమార్.

గడ్డి అన్నారం : 25 సెప్టెంబర్ (మహాప్రభ)
గణేష్ నిమజ్జనోత్సవం సందర్భంగా శ్రీ బాలాజీ ధాబా ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో గడ్డిఅన్నారం డివిజన్ మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా భవాని ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గణేష్ నిమజ్జనోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం గడ్డిఅన్నారం డివిజన్‌లోని వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించి గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక చవితి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించిన ఉత్సవ కమిటీ సభ్యులు, యువజన సభ్యులు, భక్తులు, కాలనీవాసులకు గణేష్ నిమజ్జనోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భవాని ప్రవీణ్ కుమార్ ఆకాంక్షించారు.



బిజినెస్

లాభాలతో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు



దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాలతో ముగిశాయి. వారాంతపు ట్రేడింగ్‌లో ప్రధాన సూచీలు పాజిటివ్‌గా కదిలాయి. కీలక రంగాలకు చెందిన షేర్లలో కొనుగోళ్ల మద్దతు లభించడంతో మార్కెట్లు పుంజుకున్నాయి. ఉదయం నుంచి కొంత ఒడిదుడుకులు కనిపించినప్పటికీ.. చివర్లో కొనుగోళ్లు పెరగడంతో సూచీలు లాభాల్లో స్థిరపడ్డాయి.బీఎస్‌ఈ సెన్సెక్స్ 315 పాయింట్లు లాభపడి 73,895 వద్ద ముగిసింది. దీంతో సెన్సెక్స్ కీలక స్థాయిలో స్థిరపడింది. మరోవైపు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ నిఫ్టీ కూడా లాభాల్లోనే కొనసాగింది. నిఫ్టీ 77 పాయింట్లు పెరిగి 23,140 వద్ద స్థిరపడింది.ప్రధాన షేర్లలో కొనుగోళ్ల మద్దతు లభించడం మార్కెట్‌కు కలిసొచ్చింది. పెట్టుబడిదారులు పలు కీలక స్టాక్స్‌లో కొనుగోళ్లకు ఆసక్తి చూపడంతో సూచీలపై సానుకూల ప్రభావం పడింది. దీంతో రోజువారీ ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్, నిఫ్టీ రెండూ లాభాలను నమోదు చేశాయి. మొత్తంగా దేశీయ మార్కెట్లు సానుకూల వాతావరణంలో ట్రేడింగ్‌ను ముగించాయి.

స్వల్పంగా పెరిగిన బంగారం ధరలు



తెలుగు రాష్ట్రాల్లో శుక్రవారం బంగారం ధరలు స్వల్పంగా పెరిగాయి. హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడతో పాటు ఇతర ప్రధాన నగరాల్లోనూ పసిడి ధరలు కొద్దిగా పైకి కదిలాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావం, దేశీయంగా కొనుగోళ్లలో చోటుచేసుకుంటున్న మార్పులు బంగారం ధరలపై ప్రభావం చూపుతున్నాయి. హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.160 పెరిగింది. దీంతో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,52,840కి చేరింది. స్వచ్ఛమైన బంగారం కొనుగోలు చేసే వారు ఈ ధరను ప్రామాణికంగా తీసుకుంటారు. బంగారం ధరల్లో స్వల్ప పెరుగుదల నమోదైనప్పటికీ, మార్కెట్‌లో ధరలు రోజువారీగా మారే అవకాశం ఉంటుంది.అదే సమయంలో 22 క్యారెట్ల బంగారం ధర కూడా స్వల్పంగా పెరిగింది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.150 పెరిగి రూ.1,40,100కి చేరుకుంది. సాధారణంగా ఆభరణాల తయారీలో 22 క్యారెట్ల బంగారాన్ని ఎక్కువగా ఉపయోగిస్తారు. దీంతో ఆభరణాల కొనుగోలుపై కూడా తాజా ధరల ప్రభావం ఉంటుంది. మరోవైపు వెండి ధర మాత్రం స్థిరంగా కొనసాగుతోంది. కిలో వెండి ధరలో ఎలాంటి మార్పు చోటుచేసుకోలేదు. ప్రస్తుతం కేజీ వెండి రూ.2,50,000 వద్ద కొనసాగుతోంది. దీంతో బంగారం ధరలు స్వల్పంగా పెరగగా.. వెండి ధర మాత్రం స్థిరంగా ఉన్నట్లయింది. పసిడి, వెండి ధరలు మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా రోజువారీగా మారుతుంటాయి. అంతర్జాతీయ ధరలు, రూపాయి మారకం విలువ, స్థానిక డిమాండ్, మార్కెట్‌లో కొనుగోళ్ల పరిస్థితులు వంటి అంశాలు ధరలపై ప్రభావం చూపుతాయి. అందువల్ల ఆభరణాలు కొనుగోలు చేసే వారు తాజా ధరలను తెలుసుకున్న తర్వాత కొనుగోలు నిర్ణయం తీసుకోవడం మంచిది.

టాటా నుంచి ఏరిస్ విడుదల



దేశీయ వాహన తయారీ దిగ్గజం టాటా మోటార్స్ కొత్త సెడాన్ ఏరిస్‌ను మార్కెట్లోకి విడుదల చేసింది. ఈ కారు ప్రారంభ ధర రూ.5.29 లక్షలు (ఎక్స్‌షోరూమ్)గా నిర్ణయించింది. అక్టోబర్ 11 నుంచి ఏరిస్ డెలివరీలు ప్రారంభం కానున్నాయి. కొత్త సెడాన్ మార్కెట్లో మారుతి సుజుకి డిజైర్, హ్యుందాయ్ ఆరా వంటి కార్లకు పోటీగా నిలవనుంది. ఏరిస్‌లో 1.2 లీటర్ల సహజ వాయు పెట్రోల్ ఇంజన్‌ను అందించారు. ఈ ఇంజన్ గరిష్ఠంగా 86 హార్స్‌పవర్ శక్తిని ఉత్పత్తి చేస్తుంది. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా మాన్యువల్, ఆటోమేటిక్ గేర్‌బాక్స్ ఎంపికలను అందుబాటులో ఉంచారు. దీంతో నగర ప్రయాణాలతో పాటు రోజువారీ వినియోగానికి అనువుగా ఉండేలా కారును రూపొందించారు.పెట్రోల్ వెర్షన్‌తో పాటు ఐ-సీఎన్‌జీ పవర్‌ట్రెయిన్ ఎంపికను కూడా టాటా అందిస్తోంది. దీంతో తక్కువ నిర్వహణ వ్యయాన్ని కోరుకునే వినియోగదారులను ఆకర్షించేలా ఏరిస్‌ను రూపొందించినట్లు తెలుస్తోంది. అందుబాటు ధరలో కొత్త సెడాన్‌ను తీసుకురావడంతో చిన్న కార్ల విభాగంలో టాటా పోటీ మరింత పెరగనుంది. రూ.5.29 లక్షల ప్రారంభ ధరతో మార్కెట్లోకి వచ్చిన ఏరిస్.. ధర, ఇంజన్ సామర్థ్యం, ఇంధన ఎంపికల పరంగా వినియోగదారుల దృష్టిని ఆకర్షించనుంది. అక్టోబర్ 11 నుంచి డెలివరీలు ప్రారంభం కావడంతో ఈ కారు మార్కెట్లో ఎలా ఆదరణ పొందుతుందో చూడాలి.

స్పోర్ట్స్

వరల్డ్‌కప్‌లో ఆ ఇద్దరు చాలా ముఖ్యం..

-శాంసన్‌పై వేటుతో నిద్రపోలే..!



ఐసీసీ పురుషుల వన్డే ప్రపంచకప్ 2027 సన్నాహకాల్లో ఉన్న భారత జట్టు స్వదేశంలో వెస్టిండీస్‌తో సిరీస్ ఆడనుంది. ఆదివారం తిరువనంతపురంలో తొలి మ్యాచ్‌తో మూడు వన్డేల సిరీస్ మొదలవ్వనుంది. వరల్డ్‌కప్‌లో టీమిండియా కాంబినేషన్ల కూర్పు కోసం ఇదే సరైన సమయం. దాంతో.. హెడ్‌కోచ్ గౌతం గంభీర్ మీడియాతో మాట్లాడుతూ.. కీలక వ్యాఖ్యలు చేశాడు. జియో హాట్‌స్టార్ ఇంటర్వ్యూలో ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా, ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా గురించి చెబుతూ.. వచ్చే ఏడాది దక్షిణాఫ్రికాలో వారిద్దరూ జట్టుకు చాలా ముఖ్యం అన్నాడు గౌతీ.వచ్చే ఏడాది వన్డే ప్రపంచక స్వ్కాడ్‌లో ఉండేది ఎవరు? అనేది ఉత్కంఠ రేపుతోంది. సీనియర్లు, జూనియర్లతో పటిష్టమైన బృందం ఎంపిక ప్రక్రియను భారత కోచ్ గౌతం గంభీర్, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కసరత్తు ఆరంభించారు. ప్రస్తుతం సన్నాహక సిరీస్‌లపై దృష్టి సారించిన టీమిండియా.. స్వదేశంలో విండీస్‌ను ఢీకొడుతోంది. ఆదివారం తొలి వన్డే జరుగున్నందున హెడ్‌కోచ్ గంభీర్ జియో హాట్‌స్టార్ ఇంటర్వ్యూలో సీనియర్లు హార్దిక్ పాండ్యా, జస్ప్రీత్ బుమ్రా గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. టీ20 ఓపెనర్ సంజూ శాంసన్‌పై వేటు వేయడం తన కోచింగ్ కెరీర్లో తీసుకున్న కఠిన నిర్ణయమని గౌతీ అన్నాడు.'వరల్డ్‌కప్ వంటి మెగా టోర్నీకి సగం ఫిట్‌నెస్‌తో వెళ్లలేం. హార్దిక్ పాండ్యా, జస్ప్రీత్ బుమ్రాలు దక్షిణాఫ్రికాలో భారత జట్టుకు చాలా కీలకం. చాలా కొన్ని జట్లకు మాత్రమే హార్దిక్ లాంటి ఆటగాడు ఉన్నాడు. అతడు పది ఓవర్లు బౌలింగ్ చేయగలడు. అలానే 6, 7వ స్థానాల్లో విలువైన పరుగులు చేస్తాడు. అందుకని మా ఫోకస్ అంతా అతడిమీదే. అయితే.. మెగా టోర్నీకి ముందు అతడు మరిన్ని మ్యాచ్‌లు ఆడాలి. ఐపీఎల్ 19వ సీజన్ తర్వాత పాండ్యా పెద్దగా క్రికెట్ ఆడలే. వన్డేల విషయంలో.. అతడిని తీసుకోవాల్సి వస్తే.. కచ్చితంగా సన్నద్ధత సరిపోదు. పాండ్యా టీ20లు ఆడేసి.. వన్డేల్లోకి వస్తాడు. కానీ, వరల్డ్‌కప్ ముందు సరిపోను గేమ్ టైమ్ ఉండడం చాలా చాలా ముఖ్యం.బుమ్రా విషయానికొస్తే.. అతడిని ఎన్ని వన్డేలు ఆడిస్తామనేది కీలకం. అదే సమయంలో టెస్టు క్రికెట్టూ ముఖ్యమే. కాబట్టి బుమ్రాను ఆడించడం, అతడిపై పని భారం పడకుండా చూసుకోవడం ప్రధానమే అని గంభీర్ వెల్లడించాడు. ఇక ఇంగ్లండ్ పర్యటనలో సంజూ శాంసన్‌ను తప్పించడం నిజంగా బాధేసింది. టీ20 వరల్డ్‌కప్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డు గెలిచిన ఆటగాడిని.. ఆ తర్వాతి మూడు నాలుగు మ్యాచ్‌లకే బెంచ్‌పై కూర్చోబెట్టిన రోజు నేను నిద్రపోలేదు. చెప్పాలంటే నా టీ20 కోచింగ్ కెరీర్‌లో తీసుకున్న అత్యంత కఠినమైన నిర్ణయం ఇదే అని గంభీర్ పేర్కొన్నాడు.ఐర్లాండ్‌లో విఫలమైన సంజూను కాదని వైభవ్ సూర్యవంశీకి అవకాశం ఇవ్వాలనే నిర్ణయంపై కూడా గంభీర్ మాట్లాడాడు. ప్రతిభావంతుడైన వైభవ్‌ను ఆడించడం సబబే. కానీ కొన్నిసార్లు బాగా ఆడిన వాళ్లు కూడా అవకాపం కోసం ఎదురుచూడాల్సిందే. అదే సమయంలో.. మీడియాలో వచ్చే వదంతలను బట్టి.. తుది జట్టును ఎంపిక చేయం. స్వ్కాడ్‌లో ఉన్నవారిలో ఎవరు మ్యాచ్‌ను గెలిపించగలరు? అనే దానిని బట్టి పదకొండు మందిని ఎంపిక చేస్తాం అని హెడ్‌కోచ్ వివరించాడు.

పోల్ వాల్ట్‌లో నవశకం..

తొలి పతకంతో చరిత్ర సృష్టించిన బరానిక..!



: ప్రతిష్ఠాత్మక ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్లు అదుర్స్ అనిపిస్తున్నారు. ఒకరిద్దరు విఫలమైనా.. మిగతావారు మాత్రం అంచనాలు అందుకుంటూ పతకాలు కొల్లగొడుతున్నారు. పురుషుల 10 వేల మీటర్ల పరుగులో గుల్వీర్ సింగ్ రజతంతో మెరిసిన కాసేపటికే బరానికా ఎలంగోవన్ చరిత్రాత్మక పతకం సాధించింది. ఎన్నడూ ఆసియాడ్‌లో పతకం గెలవని పోల్ వాల్ట్‌లో అద్భుతం చేసిన తను కాంస్యంతో మెరిసింది. తద్వారా ఈ ఆటలో మన దేశానికి మొట్టమొదటి పతకం అందించిన అథ్లెట్‌గా అవతరించిందీ 29 ఏళ్ల తమిళ వనిత.జపాన్‌లోని నగోయలో మువ్వన్నెల జెండాను రెపరెపలాడిస్తున్నారు అథ్లెట్లు. ఒకరితర్వాత ఒకరు పోడియం మీద నిలుస్తూ యావత్ భారతావనిని పులకింపజేస్తున్నారు. మహిళల 10 వేల మీటర్ల పరుగులో నిన్న సీమా కుమారి 16 ఏళ్ల కరువు తీర్చుతూ పతకం ఒడిసిపట్టగా.. ఈసారి బరానిక ఎలంగోవన్ పోల్ వాల్ట్‌లో చరిత్ర లిఖించింది. ఆసియా క్రీడల్లో ఇప్పటివరకూ పోల్‌వాల్ట్‌లో ఎవరూ సాధించిన ఘతన సొంతం చేసుకుంటూ పతకంతో మురిసింది.శుక్రవారం జరిగిన ఫైనల్లో అబ్బురపరిచే విన్యాసం చేసింది బరానిక. ఒత్తిడిని జయించి.. గుండెనిండా ఆత్మవిశ్వాసంతో 4.15 మీటర్ల ఎత్తు దూకింది. దాంతో.. మూడో స్థానం ఖాయమవ్వగా.. ఈ విభాగంలో భారత్‌కు మొట్టమొదటి పతకం వచ్చింది. జాతీయ స్థాయిలో రికార్డులు నెలకొల్పిన బరానిక ఈసారి ఆసియాడ్‌లో అసాధ్యాన్ని సుసాధ్యం చేసింది. దాంతో.. ప్రస్తుతం ఈ తమిళ మహిళ పేరు నెట్టింట మార్మోగిపోతోంది.

భారత గడ్డపై విండీస్ చెత్తాట..

-24 ఏళ్లలో ఒక్క వన్డే సిరీస్ గెలవలే..!



స్వదేశంలో భారత జట్టును ఓడించడం ఏ జట్టుకైనా కష్టమే. ఇటీవల కాలంలో కొన్ని మ్యాచుల్లో ఓడినా.. సొంతగడ్డపై టీమిండియా గర్జించే పులిలాంటిది. వచ్చే ఏడాది వన్డే ప్రపంచకప్ సన్నాహకాల్లో ఉన్న భారత్.. మూడు వన్డేల సిరీస్‌లో వెస్టిండీస్ ను ఢీకొడుతోంది. తిరువనంతపురంలో తొలి మ్యాచ్‌తో సిరీస్ షరూ కానుంది. ఇప్పటికే విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌లు నెట్స్‌లో బ్యాటింగ్ సరి చూసుకుంటున్నారు. అయితే.. గత 24 ఏళ్లలో విండీస్ ఒక్క సిరీస్ కూడా గెలవలేదు. దాంతో.. సుదీర్ఘ నిరీక్షణకు తెరదించాలంటే షాయ్ హోప్(గ్రామ్లుఅ నశీజూవ) బృందం సర్వశక్తులు ఒడ్డాల్సిందే.భారత పర్యటనలో ప్రతిసారి ఓటమిని వెంటేసుకునే వెస్టిండీస్ మరోసారి వచ్చేసింది. గత 24 ఏళ్ల ఒక్కటంటే ఒక్క వన్డే సిరీస్ కూడా గెలుపొందని విండీస్ ఈసారి పక్కా వ్యూహంతో ఆడాలనుకుంటోంది. చివరిసారిగా 2002లో విజయం సాధించిన కరీబియన్ టీమ్ చరిత్రను పునరావృతం చేయాలనే పట్టుదలతో ఉంది. తిరువనంతపురంలో ఆదివారం తొలి మ్యాచ్ ఉన్నందున కోచ్ డారెన్ సమీ మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.
'భారత్‌లే మేము 24 ఏళ్లుగా ఒక్క సిరీస్ కూడా గెలవలే. కాబట్టి.. చరిత్రను తిరగరాసేందుకు ఈ పర్యటన మాకు అద్భుత అవకాశం. మాకు మేమ సవాల్ విసరుకుంటూ.. వన్డేల్లో మేము ఎక్కడ ఉన్నామో తెలుసుకునేందుకు ఈ సిరీస్ ఉపయోగపడనుంది. అందుకని టీమిండియాపై మంచి ప్రదర్శన కనబరిచి 24 ఏళ్లుగా అందని ద్రాక్షలా ఊరిస్తున్న వన్డే సిరీస్‌ను పట్టేయాలని అనుకుంటున్నాం' అని సమీ పేర్కొన్నాడు.
4-3తో విజయం
ఒకప్పుడు మేటి జట్టుగా ప్రపంచ క్రికెట్‌ను శాంసించిన వెస్టిండీస్ ఈమధ్య దారి తప్పింది. స్టార్ ఆటగాళ్లు ఫ్రాంచైజీ లీగ్స్‌కు ప్రధాన్యమివ్వడం, బోర్డుతో విబేధాలు.. వంటివి విండీస్ క్రికెట్‌ను నాశనం చేశాయి. ఈ పరిస్థితుల్లో.. నేరుగా వన్డే ప్రపంచకప్ పోటీలకు అర్హత సాధించలేదు కరీబియన్ టీమ్. ఫలితంగా.. వరల్డ్‌కప్ క్వాలిఫయర్స్ ఆడనుంది. చివరిసారిగా భారత గడ్డపై 2002లో వన్డే సిరీస్ గెలుపొందింది విండీస్. అప్పుడు 7 మ్యాచ్‌ల సిరీస్‌ను 4-3తో సొంతం చేసుకుందీ మాజీ వరల్డ్ ఛాంపియన్.



ఎరుపు శారీలో నటి శ్రియా..

బాక్సాఫీస్ వద్ద 'ది ప్యారడైజ్' విధ్వంసం..

-తొలి రోజే రూ. 88 కోట్లు!



నేచురల్ స్టార్ నాని హీరోగా, డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కిన మోస్ట్ అవేటెడ్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ది ప్యారడైజ్' సినిమా బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టిస్తోంది. ఈ చిత్రానికి మొదటి రోజు నుంచి అన్ని కేంద్రాల నుంచి బ్లాక్‌బస్టర్ టాక్ లభిస్తోంది.ఈ సినిమా విడుదలైన తొలి రోజే ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను సాధించింది. చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించిన వివరాల ప్రకారం.. 'ది ప్యారడైజ్' సినిమా తొలి రోజు ప్రపంచవ్యాప్తంగా రూ. 88 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లను రాబట్టి సంచలనం సృష్టించింది. 'జడల్ జమానా' అంటూ మేకర్స్ ముందే ఇచ్చిన హైప్‌కు తగ్గట్టుగానే సినిమాకు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోంది. ఈ సినిమాకు రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ అందించిన సంగీతం, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. నాని నటన, శ్రీకాంత్ ఓదెల టేకింగ్ ప్రేక్షకులను థియేటర్లలో కట్టిపడేస్తున్నాయి. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం కలెక్షన్ల పరంగా దూసుకుపోతుండటంతో టాలీవుడ్ వర్గాల్లో ప్రస్తుతం ఇదే హాట్ టాపిక్ అయింది.

పార్కింగ్' దర్శకుడితో శివకార్తికేయన్ కొత్త సినిమా..

-పూజా కార్యక్రమాలతో లాంఛ్!



కోలీవుడ్ టాలెంటెడ్ హీరో శివకార్తికేయన్ హీరోగా తెరకెక్కుతున్న తాజా సినిమా 'ఎస్కే27' అధికారికంగా ప్రారంభమైంది. ప్రముఖ నిర్మాణ సంస్థ సత్యజ్యోతి ఫిలింస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. విమర్శకుల ప్రశంసలు పొందిన 'పార్కింగ్' చిత్రంతో జాతీయ అవార్డును గెలుచుకున్న టాలెంటెడ్ డైరెక్టర్ రామ్‌కుమార్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ప్రొడక్షన్ పనులు గ్రాండ్‌గా మొదలయ్యాయి.ఈ చిత్రంలో శివకార్తికేయన్ సరసన కయాదు లోహర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, యువ సంగీత సంచలనం సాయి అభ్యంకర్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నట్లు సమాచారం. పర్ఫెక్ట్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ ప్రాజెక్ట్‌పై కోలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొన్నాయి. శివకార్తికేయన్ తన తదుపరి సినిమాలతో పాటు ఈ 'ఎస్కే27' షూటింగ్ షెడ్యూల్స్‌ను కూడా బ్యాలెన్స్ చేయనున్నారు.

భావోద్వేగాల సమ్మేళనంగా సిగ్మా

'ఇందులో రేడియో జాకీలా కనిపిస్తా. మంచి ఎమోషనల్ క్యారెక్టర్ నాది. అన్ని రకాల ఎమోషన్స్‌నీ ఇందులో ప్రజెంట్ చేశాను. మంచి యాక్షన్ అడ్వెంచర్ కామెడీ సినిమా ఇది. ఫ్యామిలీతో కలిసి హాయిగా చూడొచ్చు' అని ఫరియా అబ్దుల్లా అన్నారు. సందీప్‌కిషన్ కథానాయకుడిగా జేసన్ సంజయ్ దర్శకత్వంలో రూపొందిన 'సిగ్మా' చిత్రంలో ఫరియా కథానాయిక. లైకా ప్రొడక్షన్స్ పతాకంపై సుభాస్కరన్ నిర్మించిన ఈచిత్రం అక్టోబర్ 2న విడుదల కానున్నది. ఈ సందర్భంగా గురువారం హైదరాబాద్‌లో ఫరియా అబ్దుల్లా విలేకరులతో మాట్లాడారు. 'సందీప్‌కిషన్, నేనూ కలిసి ఎప్పట్నుంచో ఓ సినిమా చేయాలనుకుంటున్నాం. ఫైనల్‌గా సిగ్మాతో కుదిరింది.జూమ్ కాల్‌లో జేసన్ ఈ కథ చెప్పారు. కథ విన్న తర్వాత ఆయన్ను 'వయసెంత?' అనడిగాను. 24ఏళ్లని చెప్పారు. నాకు చాలా ఇన్‌స్పైరింగ్‌గా అనిపించింది. ఒక సూపర్‌స్టార్ కొడుకు అనే ఫీలింగ్ ఆయనలో మచ్చుకైనా కనిపించదు. వినయంగా, ఫ్రెండ్లీగా ఉంటారు. తొలి సినిమా అయినప్పటికీ ఎంతో క్లారిటీగా, విజన్‌తో సినిమా తీశారు' అని తెలిపింది ఫరియా అబ్దుల్లా. 'సిగ్మా' లాంటి మంచి ప్రాజెక్ట్‌తో తమిళంలో ఎంట్రీ ఇవ్వడం ఆనందంగా ఉందని, తమన్ బీజీఎం, పాటలు నెక్ట్స్ లెవెల్లో ఉంటాయని ఫరియా పేర్కొన

నిరీక్షణకు తగిన ఫలితం



అల్లు అర్జున్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న సైన్స్‌ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం 'రాకా' కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పురాణ, వేద, వర్తమాన.. ఇలా భిన్న కాలాల నేపథ్యంలో సాగే కథాంశమిదని, సమాంతర ప్రపంచాలు అనే కాన్సెప్ట్ కూడా ఉంటుందని వార్తలు వినిపిస్తున్నాయి. ఇటీవల కాలంలో ఈ సినిమా నుంచి పెద్దగా అప్‌డేట్స్ ఏమీ రాలేదు. ఈ విషయంలో అభిమానులు కాస్త అసంతృప్తిగా ఉన్నారు.ఈ నేపథ్యంలో అల్లు అర్జున్ స్పందించారు. ఫ్యాన్స్ కాస్త ఓపిక పట్టాలని, అత్యుత్తమ చిత్రాన్ని అందించేందుకు తాము శ్రమిస్తున్నామని చెప్పారు. 'మీ నిరీక్షణకు తగిన ఫలితం తప్పకుండా ఉంటుంది. ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నాం. సినిమా కోసం టీమ్ చేస్తున్న కృషి నాకు గర్వంగా ఉంది' అని అల్లు అర్జున్ పేర్కొన్నారు. అట్లీ దర్శకత్వంలో సన్‌పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకురానుంది.

'ది ప్యారడైజ్'లో కయాదు లోహర్ పాత్రపై విమర్శలు..

- శ్రీకాంత్ ఓదెలకి నెటిజన్ల ప్రశ్నలు



నేచురల్ స్టార్ నాని నటించిన 'ది ప్యారడైజ్'కు విడుదల తర్వాత మిశ్రమ స్పందన వస్తోంది. సినిమా కథ, నాని నటన, యాక్షన్ సన్నివేశాలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నప్పటికీ.. ఈ చిత్రంలో కయాదు లోహర్ పోషించిన సుబ్బు పాత్ర మాత్రం ప్రత్యేకంగా చర్చకు వచ్చింది. ముఖ్యంగా ఆ పాత్రను దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తెరకెక్కించిన విధానంపై సోషల్ మీడియాలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సినిమాలో సుబ్బు పాత్రకు సినీ నటి కావాలనే కోరిక ఉంటుంది. తల్లి వద్దని వారించినా మద్రాస్ వెళ్లి సినిమాల్లో అవకాశాల కోసం ప్రయత్నిస్తుంది. అయితే అనుకున్న స్థాయిలో అవకాశాలు రాకపోవడంతో తీవ్ర నిరాశకు గురవుతుంది. అదే సమయంలో తన తండ్రి చేసిన అప్పుల కారణంగా కుటుంబం ఎదుర్కొంటున్న అవమానాలను చూస్తుంది. ఎలాగైనా ఆ అప్పులు తీర్చాలని నిర్ణయించుకున్న సుబ్బు.. డబ్బు కోసం బి గ్రేడ్ చిత్రాల్లో నటించడం ప్రారంభిస్తుంది.ఇక్కడే 'ది ప్యారడైజ్'లోని కొన్ని సన్నివేశాలపై ప్రేక్షకుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. సుబ్బు నటించే బి గ్రేడ్ చిత్రాలకు 'చుక్క చిత్రాలు' అనే పేరు పెట్టడం, వాటిని ప్రదర్శించే సన్నివేశాల్లో హీరోయిన్ పాత్రను చూపించిన తీరు అవసరానికి మించి గ్లామర్‌ను ప్రధానంగా చూపించిందని కొందరు ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. కథలో ఆ పాత్ర ఎదుర్కొంటున్న బాధ, పరిస్థితుల తీవ్రత ప్రేక్షకులకు బలంగా కనెక్ట్ కావాల్సిన చోట.. కొన్ని సన్నివేశాలు వేరే విధంగా స్పందన తెచ్చుకున్నాయని సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. మరోవైపు సుబ్బు నడుముపై ఉండే సీతాకోకచిలుక టాటూ కూడా కథలో కీలకంగా ఉపయోగించారు. బి గ్రేడ్ చిత్రాల్లో ఆమె ముఖాన్ని చూపించకుండా ఆ టాటూ ద్వారా గుర్తుపట్టేలా సన్నివేశాలను రూపొందించారు. అయితే ఆ విషయాన్ని హీరో తెలుసుకున్న తర్వాత వచ్చే సన్నివేశంలో నాని చెప్పే కొన్ని సంభాషణలపైనా విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా మహిళలను అవమానించేలా అనిపించే పదజాలాన్ని ఉపయోగించడంపై కొందరు ప్రేక్షకులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి సుబ్బు పాత్ర వెనుక ఉన్న ఉద్దేశం భావోద్వేగంగా ప్రేక్షకులను కదిలించడమే అయి ఉండొచ్చనే అభిప్రాయాలు కూడా వినిపిస్తున్నాయి. కుటుంబ అప్పులు తీర్చడానికి ఒక యువతి తనకు ఇష్టం లేని మార్గంలోకి వెళ్లాల్సి రావడం, ఆ తర్వాత ఆ విషయం హీరోకు తెలియడం వంటి అంశాలతో బలమైన భావోద్వేగాన్ని పండించాలని దర్శకుడు ప్రయత్నించినట్లు కనిపిస్తోంది. అయితే ఆ సన్నివేశాల చిత్రీకరణ కారణంగా ఆశించిన భావోద్వేగం కంటే భిన్నమైన స్పందన వచ్చిందని కొందరు ప్రేక్షకులు అంటున్నారు. సోషల్ మీడియాలో కొంతమంది కయాదు లోహర్ సన్నివేశాలనే సినిమాకు సంబంధించిన చర్చలో ప్రధాన అంశంగా మార్చుకుని ట్రోల్ చేస్తున్నారు. మరికొందరు మాత్రం ఆ పాత్రను విమర్శించాల్సిన అవసరం లేదని, పాత్రను ఎలా రాశారు, ఎలా చూపించారు అనే అంశంపైనే చర్చ జరగాలని అంటున్నారు. అంటే.. విమర్శల ప్రధాన కేంద్రం కయాదు లోహర్ కాదు, ఆమె పాత్రను తెరపై ఆవిష్కరించిన విధానమే అన్నది వారి అభిప్రాయం.

Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com